62 ౧ జంగర బాణను జవాగ్ తువో గ్రామానకు వుత్తరముగాను యిగురువప్ప వేయించిన తోటవనము దురుస్తు

౧ మున్నూరు సంవత్సరముల క్రిందట గ్రామానకు తూర్పున బొక్కం వారి రెడ్డి కాపు బొంతలు మొదలయిన వనం వేయించి వుండెను. యీ వనం శికస్తు అయిపోయినది.

౧ మున్నూరు సంవత్సరముల క్రిందట గ్రామానకు పశ్చిమాన రెడ్డి తిమ్మారెడ్డి వేయించిన తోట వనము దురస్తు వున్నది.

దేవస్థానములు

౧ గ్రామములో మాధవస్వామి దేవాలయము దీనికి కొంత రిపేరు తోటా మాన్యము నడుస్తూవున్నది. పూజ నడుస్తూవున్నది

౧ యీశ్వరుని దేవాలయము యిదిన్ని యీ గ్రామ కరణము వానే వానికి నౌకరీ షేషతో కూడా మాన్యము నడుస్తూ వున్నది కనుక పూజ గలదు.

63 ౧ కోటలో వీరభద్రస్వామి దేవాలయము మాన్యము నడుస్తూ వున్నది. పూజ గలదు.

౧ పేటలో ఆంజనేయస్వామి దేవాలయము నౌకరీ షేషతో కూడా మాన్యం నడుస్తూ వున్నది పూజ కలదు

ఇదిగాక యితర గ్రామములలో దేవస్థానములకు యీ వూళ్లో నడిచే మాన్యాలు.

౧ వుప్పలపాడు జమ్ములమడక తాలూకాలోది అవ్వారి చన్నకేశవస్వామికి యిక్కడ మాన్యం నడుస్తూ వున్నది

౧ దువ్వూరు తాలూకా వెల్లాల ఆంజనేయస్వామికి మాన్యం వున్నది

౧ నోసం తాలూకా కొలిన పసుపులలో వుండే మార్కాపురం చన్నరాయనికి యీ వూళ్లో మాన్యం నడుస్తూ వున్నది

యీ గ్రామములలో పండే ధాన్యములు.

౧ జొన్నలు	౧ శనగలు	౧ కుసుములు
౧ ప్రత్తి	౧ గోధుమలు	౧ గోగులు
౧ పెసలు	౧ వరిగెలు	౧ నువ్వులు
౧ కందులు	౧ యల్లశిశలు	౧ ఆరకలు
౧ ఉనుములు	౧ వులవలు	౧ తాద్రలు
౧ అలసందలు	౧ ఆముదాలు	౧ సజ్జలు.

64 మవృజేంక పసుపుల గ్రామము వాను — కుంటలు

గ్రామానకు నైరుతి మూలను హాండెకదంబరాయని జహాగీరు దినము లలో గ్రామరెడ్డి దుగ్గిరెడ్డి అనేవాడు కుంట కట్టించినాడు అది దుగ్గిరెడ్డి కుంట అని చెప్పుకునే వారలు. యీవెల ఖిలపడి వుండగా యీసంతతి వాడుకునే రెడ్డి తిరుగ దురస్తు చేయించినందున కోనేరెడ్డి కుంట అని చెప్పుకుంటున్నారు. శికస్తు వున్నది

౧ వ్యారకొప్పుల గ్రామానకు వుత్తరము పసువుల విత్తము కుంట కట్టుకున్నారు. అది వ్యారకుంట ప్రాచీనపుది శికస్తు అయిపోయినది

౧ గ్రామానకు యీశాన్యము పూర్వము జంబులయ అనేవాడు దేవళము కట్టించి కుంపా బావితో వించినాడు ఆకుంట జంబులయకుంట హాలి శికస్తు అయినది బావిన్ని శికస్తు — వనములు

౧ గ్రామానకు దక్షిణం మంతవనము పాములరెడ్డి అనే రెడ్డి గనింఖానుని దారత వనము వేయించినది దురుస్తు.

65 గ్రామానకు వుత్తరము సర్వమాన్యము దారత వనము పాములరెడ్డి కుమారుడు నరశిరెడ్డి అనే గ్రామరెడ్డి యింతలు వెలదలయిన వనము వే యించినాడు. దురుస్తు వున్నది.

౧ గ్రామానకు వుత్తరాన నవాబు గనింఖానుని వారు యీడిగె మాయు గాడు అనే యీడిగవాడు వేయించినది. యీత వనము దురుస్తు వున్నది.

దేవాలయాలు

౧ గ్రామము పోకాలు పొ చెన్నకేశవస్వామి దేవాలయము నొకరి పేషాం

తాకలాడా మాన్యము నడుస్తూ వున్నది

౧ యీ సామీప్యములో వీరభద్రుని దేవాలయము శిథిలం

౧ కోటవానె మూరతాపురము చెన్నరాయస్వామి దేవాలయము దేవునికి
మాన్యం నడుస్తూ వున్నది దురుస్తు

౧ పేటలో యీశ్వర దేవాలయము నొకటి పేష్‌తో కూడా మాన్యం నడుస్తూవు
న్నది. పూజగలదు

౧ పేటలో నే యీశ్వరుని దేవాలయం కరణం పుల్లమరాజు కట్టించినది. మా
న్యము లేదు గ్రామములో బ్రాహ్మణులు పూజచేస్తున్నారు దురుస్తు.

౬౬౧ పూరువాకిలి ముందర ఆంజనేయస్వామి మాన్యం దేవాలయము వున్నది.
పూజ నడుస్తూ వున్నది. దురస్తు.

౧ గ్రామానుకు నైరుతి మూల వుప్పులపాటి గ్రామ మార్గాన మంగలి లింగ
డు అనే వాడు తన మాన్యం చేనిగట్టున ఆంజనేయస్వామి దేవళము కట్టించియుం
గిరిశేబ్బు బహాదరు వారి ధారతనములో నాలుగు సంవత్సరాలు క్రిందట
కట్టించినాడు మాన్యం లేదు. వాడే యీలూ వకసారి పూజ చేయించి సం
తర్పణ చేయిస్తున్నాడు. —— మఠాలు

౧ పేటలో జంగం మఠం కుంపిణీ దౌలతులోనే పేరెముల నాగన్న అనే
జంగం కట్టించిన మఠం దురుస్తు మాన్యం లేదు.

౧ గ్రామ దక్షిణము పూరి పలగడి దగ్గర పూర్వము బావి ఓ వుండగా ది
బ్బపడి పోయి గోడలు వున్నందున మంగలి లింగడు అనే వాడు బావి మిద్దె
కట్టించి సంవత్సరానికి వకసారి యెండకాలమున చలివేంద్ర పెట్టిస్తున్నాడు

67 యిందుకు మాన్యము లేదు. యీ పెదపసుపుల బనపసుపుల వుండే పల్లె
కొత్తపల్లె యీ గ్రామములలోను తాగటుగాండ్లు మోమినుగాండ్లు సాలెవాండ్లు
మంగలవాండ్లు మాలవాండ్లు వగయిరా - రూపాయీ పాటి తాగరుపే
మురుమాయాలు - రూపాయి పాటి విముతకె కోకలు - రూపాయి పాటిన్
పుఖాలు రెండే - రూపాయాల పాటి పరకాళాలు రూపాయి పాటిదెం
గవస్త్రాలు రెండే - రూపాయిల పాటి ఖావతులు వగయిరాలు నేస్తున్నారు.

యీ గ్రామానుకు పశ్చిమానకి ండు ఆమడ దూరమున కోవెల
కుంట్ల తాలూకా విర్జ్ఞానాయుని పేట చెరువు అలుగు వంక వాగు ఆ
చెరువు అలుగు తిరిగిన నీరు వంక అయి ఆ వంక కోవెల కుంట్ల తాలూకా
హాజిమదుగ్గుండానుకు వృత్తరాన నుంచి కమ్ముల మడుగు తాలూకా దక్ష
వాడకు ఉత్తరానుంచి పదిరాల గొల్లపల్లెకు దక్షిణానుంచి గొల్లల
వుప్పలపాడు మాధవాపురము తలవంచి పల్వంచుగ్గన పల్లె బనకొమెర్ల
సారివారి వుప్పలపాడు యీ గ్రామములకు వృత్తరానుంచి మొసంతాలూ
కా బనపసుపులకు వృత్తరానుంచి కమ్ముల మడుగు తాలూకా చిదిపిరా
ళ్ల దిన్నెకు పశ్చిమానకుంచి నె మిదిన్నెకు పశ్చిమభాగమందు కుముద్వ
68 తి నది సంగమము వృతున్నది. యీ వంకెను వేసవి కాలమందు నీరు ప్రవ
హించేదిలేదు

యీ వంకెగడ్డకు వుద్దులకు ఎట్టి వంకె పోనీరు వుండేటప్పుడు
ఆనీరు తపి వెను తాని బనపసుపుల పొలములో బాగాయతి - రాగె
తెల్లవుల్లి - యెఱ్ఱవుల్లి - మిరుచు జొన్న, మిరియపు కాయలు, కొరకాయలు

అప్పుడున్నవి. తురకాణ్యం వారి దోలతువా ఇనపసపుల గ్రామానుకు యిండ్లు చులుల్లా కొలువవే గూడ ఆసరా పెట్టుకున్నారు. అదివిన్నాశికేస్తు అయిపోయినది

కయిఫియ్యతు మవుజే మేడిదిన్నె కరణం ప్రథమలు బంటు రాజు వ్రాయించినది

1 యీ ఇనపసపుల గ్రామానుకు వుత్తర భాగమందున సామీప్యముగానే పూర్వమందు దిన్న అనగా మెత్తరువు అయి వుండే స్థలమందు వక అవుదుంబర వృక్షము వున్నతముగా ప్రసిద్ధికెక్కి వుండెను.

ఆ స్థలము యందు మరికొన్ని దినములకు గ్రామం రూపు అయినతరువాతను ఆ గ్రామానుకు పేరు ప్రాకృత భాషచేత మేడిదిన్నె అని వాడుకొబడి వుండెను. పూర్వము నుంచి వుదయగిరి రాజ్యానకు వాకైనప్పటి కొలుశిముకు చెల్లుతూ వుండెను యీ ప్రకారము వుండగాను శ్రీవీర కృష్ణదేవ మహారాయలు విద్యానగరాభిధాన మహారాజధానియందు తన సింహాసనారూఢుడై పృథ్వీసామ్రాజ్యము చేయుచునుండగాను ఆశ్వలాయన సూత్ర సూత్రేరుకు శాఖాధ్యాయుడైన విశ్వామిత్ర గోత్రజులయిన తాడిపర్తి మాధవ భట్లుగారి కొమారులు నాగంభట్లు - మల్లిభట్లు బిట్టుభొట్లు రామాభట్లు. వీరు నలుగురుకు మళాళ్లు. అందు పెద్దఆయన

నాగంభట్లవారు బహు అక్షరాశ్యులయినందున శ్రీకృష్ణరాయలవారి
వద్ద విద్యానగరములో అనేక దినములు ఆశ్రయించుకవుండి రాయరా
జువద్ద నుండే అగ్రహారము కావలెనని యాచించినందున రాయలవా
రు చిత్తగించి నాగదేవభట్లవారికి అగ్రహారములు యివ్వవలెనని సంకల్పిం
చి కరడప రాజ్యమందు పచ్చపులసీమలోని అంతర్భూతమయినటువంటి [illegible]
గుండ్లకేంటకు తూర్పున మాతామహేశ్వరపురమనే ప్రాచీననామము కలిగిన
బూడితిప్పనపాడుకు దక్షిణాన ఆదిపిరాల గ్రామానుకు పశ్చిమం పస
పుల గ్రామానుకు వుత్తరము వున్నటువంటి మేడిదిన్నె గ్రామమునకు కృష్ణ
రాయపురము అని ప్రతినామధేయము చేసి నిధి నిక్షేప జలపాషాణా
7| అక్షీణ ఆగామి సిద్ధసాధ్యంబులనియెడు అష్టభోగతేజస్వామ్యము
లతోకూడాను దాపికేదాప తటాకారామ సంయుక్తముగాను పుత్రపౌత్ర
పారంపర్యంతరముగాను ఆచంద్రార్కస్థాయిగా అనుభవించుకొనేలాగున
సహిరణ్యోదక దాన ధారాపూర్వకముగాను సదరహు నాగదేవభట్లుగారికి
సర్వమాన్యముచేసి యిచ్చినది

గ్రామకంఠానుకుంగాను ౨౦౦ క్షేత్రము తెగుబడి భూమి ఖ౩
మూండ్లపుట్లున్ను చవిటికలిసిన భూమి ఖ౩ మూండ్లపుట్లు యీప్రకారం
దత్తంచేసి దానకాలమందు తామ్రశాసనములు వ్రాయించి యిచ్చినారట
నాగరలిపి చేతను ఆశాసనముల ప్రాశనక్రమము అగ్రహారీకు
ల వద్దవున్న నకలు కాకితములో వున్నది యేమనంటే యీదత్తము యినభూ
మిలోను సదరహు నాగదేవభట్లుగారి తమ్ములు ముగ్గురికిన్ని మన్నిభా

ళ్లకు వృత్తులు 3 అట్టి భట్లకు వృత్తులు 8 శాసనాభట్లకు వృత్తులు 2
యీ ప్రకారము వారు అనుభవిస్తూ వుండేలాగున నను్ను శేషించిన భూమి
అగ్రహారము అంతా నాగదేవభట్లు అనుభవించేలాగున యీ ప్రకారముగ
వ్రాశియున్నది

72 ఈ ప్రకారముగా అగ్రహారము సర్వమాన్యముగా బ్రాహ్మణులకు అనుభ
వము అవుతూ వుండగాను వీరసదాశివరాయమహారాయలు విజయనగర
మందు రాజ్యము చేయుచూ వుండగాను వుదయగిరి రాజ్యానకు చెల్లేయిండి
కోలుశీమ పానికి చెల్లే మేడిదిన్నెకు ప్రతినామము అయిన కృష్ణరాయసము
ద్రము అనే అగ్రహారమునందు విప్రవినోది వల్లభయ్య కేసవరాళ్లు పరవతయ్య
గారు కేశవయ్య కేసవరాళ్లు చన్నయ్య వుభయులు తమకు గ్రామానను గ్రామ
స్తులు చేయుచూ యిత్తే వర్తున మేడిదిన్నె గ్రామములోని శ్రీ చెన్నకేశ్వరపెరుమా
ళ్లకు దశమి వుపోత్సవములకు గాను ధారాపూర్వకముగాను యిస్తిమి అని
శిలాశాసనము వ్రాయించి వేయించినారు మరిన్నీ మేడిదిన్నె గ్రామానకు తూర్పు
శ్రీఆంజనేయస్వామి దేవాలయము పాతి వున్నది

రాయసము సాధనము చక్కగా వున్న దినములు యథాప్రకారముగా అగ్ర
హారము బ్రాహ్మణులకు అనుభవము అవుతూ వుండెను తరువాతను దే
73 శము యావత్తు మ్లేచ్ఛాక్రాంతము అయిన తరువాతను నాంజరతు సరప
రాజా ఖాను సాహేబుల వారు ప్రభుత్వానకు వచ్చిన తరువాతను బ్రాహ్మ
ణులకు అగ్రహారముగా నడిపించిన గ్రామములో అది వరకు అగ్రహారంగా
వున్న గ్రామసంబంధీకులయిన వారికి భటువృత్తులుగా కొంచము భూస్వా

ష్ట్యములు వారి వారికి తగినట్లుగా అగుపరచుయిష్టగ్రామములంతా
నగరికి దాఖలు తీసుకున్నారు తదారభ్య పెదపసుపుల సమతువానికి అ
కాయితవ అయి అములు దరఅములు శాలివాహన శకవరుషములు 1233
అగలనేటికి ప్రజోత్పత్తి సంవత్సర కార్తీక శుద్ధ 1 ల వరకు పెదపసుపుల
సమతువారికాడా చెల్లుతావుండెను

అగ్రహారీకుల వద్దను తామ్రశాసనములు లేవు అగ్రహారీకు
ల సంబంధీకుడు అయిన వారిలో వకబ్రాహ్మణుడు దక్షిణాదికి పోయివున్నారటు
ఆయన వద్దవున్నవి అని అగ్రహారీకులు చెప్పుకుంటున్నారు

కయిఫీయ్యతు మవుజే కోలపాడు యిలాకే శిద్ధవటం మామూబాకతూరు కుర్నూల్లు
జాతిహా అరువేలవారు నరుసు వెంకటరామయడు వుభయులు వ్రాయించినది

శ్రీశైలమునకు దక్షిణపు ద్వారమయిన శిద్ధవటక్షేత్రమునకు పంచ
క్రోశమధ్యమందున శిద్ధవటేశ్వరుని మహాస్థలానుకు ఆగ్నేయభాగమందు నాల్గు
పరుగుల దూరమునను పినాకిని నదీతీరమునను నదికి దక్షిణభాగమందు సామి
ప్యమునందే స్వర్ణగిరి అనేది వక పర్వతము కలదు అదియిప్పుడు సామాన్యజనులు
పైడికొండ అని వాడుకుంటున్నారు ఆపర్వతమునకు దక్షిణభాగమందు పావుకో
సు దూరమునను వకనీరుబుగ్గ కలదు ఆబుగ్గకుంటవర్షాకాలమందు శెండుక
పి వెలనీరు ప్రవాహస్తావుంటున్నది వేసవి దినములయందు కొద్దినీరువెలుపను
గనుక ఆయగ్రహార సామిప్యమందు నవే వకే అన్నముడుగు వవెనివి బనవారు పశు

పశ్చిమ్యగా దులకు మాత్రము వుపయోగముండును వర్షాకాలములో నీరు విస్తారముగా ప్రవహించే దినములలొ ఆనొరంబుగ్గకు తూర్పుగా పరుగున్న దూరమున వున్న పినాకిని నది సంగమము అవుతున్నది అలాగంటి స్వర్ణగిరి అనే ప్రాచీన నామములు కలిగిన పైడికొండ అనే పర్వత సామీప్య ప్రదేశము కేవల అరణ్యముగా వుండగా ఆయరణ్య మధ్యమము యందు కొందరు కిరాతకులు రెండు మూడు కొట్టాలు వేసుకొని సామాన్య వృత్తి వల్లను జీవనము చేస్తూ వుండిరి

ఆ సామీప్యము యందు యెఱ్ఱగొల్లలు కొందరు మందల ఆవులతో ఒక వల్లి రాత్రిళ్లు మందలు ఆపుకొని వుండేవారు పర్వయం చేత అదివ సెన్న పల్లె అయి వుండగా ఆ పల్లెలో కొప్పరాయలు నెల్లూరెడ్డి అనే వాని వద్ద విస్తారించి ఆవుల మందలు వుండేవి ఆ యావులకు పేరులు వాటి రూపు రంగులు గుర్తుగా బొల్లి ఆవు, నేరి ఆవు, మయిల ఆవు, బోడి ఆవు, బల్లి ఆవు, నూరి ఆవు, బుర్రి ఆవు, అనే యీలాగంటి అనేక విధములయిన పేరులుగలిగి వాటిని ఏ పేరున పిలిస్తే ఆయావు దాకే ల్లుకు వచ్చి పాలు యిస్తూ వుండేవి

ఒక నాటి కాలమందు దొంగలు వచ్చి ఆ మంద ఆవులు అన్ని తూర్పు నాటికి తోలుకొని పోయి తలా ఒకటిగా విక్రయించుకోగా అనేక మంది అన్ని ఆవులు ఖరీదు తీసుకున్నారు అందులో ఒక ఆవును మండిగె వాడు తీసుకున్నారు పగటి వేళను సామీప్య మందలి నాలుగయిదు గ్రామములలో విక్రయించబడినయీ మంద యెుక్క ఆవులు ఖరీదుకు కొన్న వాండ్లు ఏ పనిమిత్తమై తోలగా ఆయావులు అన్నిన్ని కొండు దారలు జోళ్లు అయిన పర్వత పల్లెకు వచ్చి వేసేలుప్పుడు అన్ని ఆవుల యెుక్క దూడలున్న కూడా వుండేవి మొదిగె వాని ఆవు దూడ మాత్రము

మే వేళ నున్న వానియింటి వద్దకెళ్ళి మేపిస్తుండేది గాని దాని తల్లితో విడి
మేపాడు కాదు గనుక ఆవులు అన్ని వాటి దూడలతో కూడా సాగినడుస్తూ వస్తే
మూందిగె వాని ఆవుదూడ వానియింటి వద్దకెళ్ళుచుండేది. కనుక ఆయావు
మాత్రము మందతో సాగిపోక వెనకనిలుస్తూ వచ్చినందున దానివద్దదూడ వెంట
పోవడము చూచి దాని బిడ్డగ్రామము చేరుకొన్నందున దానినిమిత్తమై ఆయా
వు రాకనిలిచినదని తెలిసి మందెరుల ఆవులు రాక నిలుస్తూ వచ్చినవి

ఈలాగున సంవత్సరము మీద ఆరుమాసములు జరిగినది. త
రువాత ఒకనాటి కాలము యందు ఆయావులు అన్ని అడవిని మేయపో
యినప్పుడు ఆ రాత్రియున మూందిగె వాడు దూడను విడిచివేసినందున వానిఆవు
దూడతో కూడా వచ్చి మిగిలిన ఆవులవెంట వచ్చి కలుసుకున్నది. అదినమందు ఆ
యావులు అంతా గుంపుగూడి పూర్వపు మందపట్టుకు రావలెనని తప్పుత్రోవ
లను అరణ్యములు గడచి పర్వతములు దాటి నదినదములు నిర్గమించి గుంపు
విడక ఏకముగా మార్గమధ్యమందు మేతకోళ్ళు అపేక్షించి నిలువక వస్తూ వుం
డగా ఒక వ్యాఘ్రము మార్గమధ్యమందు ముందుకు అడ్డగించినది.

అప్పుడు ఆవులవెంబడుండేది ఒక వృషభము వ్యాఘ్రముతో పోరాటించి
నిలిచిపోరాడగా ఒకదాని చేత ఒకటి హతమైపోయినవి. ఆయావుల మంద
ములను పటిమందపట్టు స్వర్ణగిరి దగ్గర అరణ్యములో నికివచ్చి మేపుస్తూ వుండగా
వాటి అడుగుల కట్టిన యగంటల యొక్క నాదములు విని రాయయల్లారెడ్డి అనే
5 వాడు సామీప్యముకు పోయిచూడగా తన యొక్క ఆవులమంద అని తెలిసి
తవారక్టపూర్వపురీతినే వాటిని సంరక్షణ చేసుకుంటూ వుండి అవివతు

జుద్ధపశువులు అయినప్పటికిన్ని జ్ఞానముకల జంతువులని తోచేవరకు ఆ
వులు అని చెప్పుకుంటూ వాటి ప్రస్తాపన భూమియందు కొన్ని దినములు నిలువ
డవలెనని కొన్ని రాళ్లపయిన ఆవుల ఆకృతులుగా చేయించి ఆ రాళ్లవద్ద ప్రతిసం
వత్సరమున్ను వకసారి తాళమేళములతో జాతర చేసి సెనగలు నానపో
సి ఉక్కడనై వేద్యము చెల్లించి ఆ పదార్ధము ఆవులకు తినిపించేవారు. దాని
పేరు ఆవుల పరువు అని చెప్పుకునేవారు.

ఆ సంప్రదాయము విడువకుండా యిప్పటికిన్ని స్వర్ణగిరి వద్ద
పూర్వపు కొత్తూరు అనే గ్రామము పాడు అయిన వెనుకను తిరుగ రూపు చేసిన
కోటపాడు అనే గ్రామము వారి ప్రజలు ఆవూరికి నైరుతి వైపున పావుకోసు దూర
మున వున్న కసువు మీద ఆవుల యొక్క ఆకృతులుగా చెక్కివున్న రాళ్లదగ్గర
ను ప్రతిసంవత్సరమున్ను లేదుగాని రెండు మూడు సంవత్సరములకు
వకసారి ఆవుల పరువు అనే జాతర మేళతాళములతో కూడా చేస్తున్నారు

పయిన వ్రాసిన కొత్తూరు అనేది నష్టపల్లెగా రూపు అయివుండగా
పూర్వపు దేశాధిపతులయిన మల్లదేముడు సోమదేముడు అనేవారు ప్రభ
యులయి యీ శీమ యేలేటప్పుడు వారు కొత్తూరు అనే పల్లెకు సమీపము
గాను కోట కట్టించినారు. కోట మీను వారి తట్టునుంచి శిద్ధిరాజు అనే ఆ
యన వకసరదారుడు వుండేవాడు మరిన్ని కొంత సైన్యము వారితో కూడా
వుండేది. అప్పుడు కోట నాయకుడు ఆయన బోయుడు అనేవాడు మాన్యం అడుగగా
కోట పాటికి తూరుపు వైపున కొంత భూమి అగుపర్చగా ఆ భూమి మీద పడప
ల్లె కట్టుకున్నాడు అది బోయున పల్లె అని చెప్పుకొనేవారు

ఆపల్లె యియ్యుతరువాత తను మరికొన్ని దినములకు వృద్ధుడయిపోగా
తిరుగ యియ్యుతరువాత కొండాయ అనేతొప్పతిరుగ ఆసామీప్యమందు
పల్లెరూపు చేసినాడు. అది యిప్పుడు మరిజెమాధవరము అనే గ్రామమయొకి
మజరాగా నడుస్తూవున్నది. కొత్తూరుసామీప్యమందలి కాలువ శిద్ధిరాజు అనే
రాజు పొత్తపి దేశాధీశ్వరులయిన మల్లిదేవుడు సోమదేవుడు అనేవారిత
7 ల్లునుంచి వుండి ఆకాలువ ద్ద పెట్టి తవ్వించినాడు. పెట్టి తవ్వూరప్పగా సామీ
ప్యముగానే వకగొప్పచెరువు తవ్వించినారు. ఆచెరువుకట్టకు ఉత్తరపు కొప్పున
వకతూము వేయించి పినాకినియేరునుంచి చెరువుకు నీరు రాగలందులకై కాలువ
ఉత్తరదక్షిణముగా తవ్వించినారు. ఆ చెరువు శిద్ధిరాజుచెరువు అనిన్ని వనము
శిద్ధిరాజు తోపు అనిన్ని జనులు వాడుకుంటూవున్నారు. యిప్పుడు తోపువున్నది.
చెరువుకట్టకు ఎక్కడెక్కడ గండ్లు తెగగాట్టినందున ఖిలమైనది
వున్నతావుల పొకట్టు తాడిచెట్టు అంత పొడుగున వున్నది. ఆచెరువుకు
నదినుంచి తవ్వించిన కాలువ కూడా ఖిలమయిపోయినది. శిద్ధిరాజు అనే
సరదారుడు తగిన సైన్యముతో కూడా కాలువ వుండగా శకం ౧౦౮౧ ప్రమాది
సంవత్సరమందు మాఘమాసమువోను నెల్లూరి తట్టునుంచి భుజబలవీరన్న
సిద్ధదేవ చోళమహారాజులున్ను కాటమరాజు అనే వారున్ను సమస్తసైన్య
ములతో నున్నుదండుకదలి వచ్చి దిగ్విజయార్థమై రాగాను పొత్తపిదేశాధీ
శ్వరులయిన మల్లిదేవుడు సోమదేవుడు వుభయులు సైన్యముతో
యుద్ధసన్నద్ధులయి పొత్తపినుంచి యెదురుపోగా వుభయులకున్ను యిక్క
డికి తూర్పు రెండు పరుగుల దూరమయిన దాంగలసాని అనే గ్రామం వద్దను

బాహానది పినాకినినది సంగమస్థలమందు యుద్ధమై మల్లిదేవసోమే
శ్వరదేవ మహారాజులను వోడించి సిద్ధరాజు కొటుమరాజులగార్లు బయలు
ర్లేని కైకొని వచ్చి కొత్తూరి సామిప్యమందు వెలి అనుకొని కొంత సైన్యముతో
దిగివుండే కోటమీద యుద్ధము చేసి సిద్ధరాజును కొట్టివేసి కోటలో
వున్న వారి కొందరు ముఖ్యమయిన నాయకులను పడావ్యలు తీసుకొని
కోట యావత్తు లడాయిలో క్షీరంగుగుండ్లు తగిలి శిధిలము కాగా మిగిలినది
చెలసదునుగా పడతాయుంటూరు. ఇప్పుడు వెలుపల పాడు అయినది

తరువాత ఆగ్రామపట్టున వక వూడిగెవాడు మాత్రము వక
గుడిసె వేసుకొని వుండెను. గ్రామనేత్రము అంతా లెంతవెల్లు బిలిసి అడివి
పెరిగిపోయెను. ఆవూడిగెవాడు ప్రతిదినము వకసారి రక్షణల
జూడు చేసుకొని వాని యింటికి తూర్పున సామిప్యమందు కాశిరామేశ్వ
రములకు యాత్రపరులైన వారు వస్తూపోతూవుండేటి బాటమార్గము
గనుక తాను చేసిన జూదు ఆమార్గములో వుంచుకొని కొన్నాడి అదియువరి
కయి సావిత్రయము చేసుకొని యీప్రకారము జీవిస్తూవుండేవాడు

1 మఱి కొన్ని దినములు జరిగిన తరువాత నీను వృత్తరదేశము
నుంచి పాకేనాటి కొప్పురెడ్డికేరగాం ఆరువేల వారు వీరప్ప పూర్వము
యీస్థలమువా వున్న రాయయల్లారెడ్డి అనే వాని సంబంధీకుడు అప్పదేవ
రరాయ యల్లారెడ్డి వద్ద తరుము తిరుపతయ వెంగన గారు జన్న వీరువృ
త్తరదేశములో వుండిరి ఇక్కడ వీరక్షాము అయినందున ఇక్కడ నిబాను చెప్పు
చేత విదేశగతులై వచ్చి కోలపాడు అయిన స్థలానుకు వచ్చి ఇక్కడికి సామిప్య

మందు కాశీరామేశ్వరములకు పోయ్యేమార్గానపోతూ వుండి యీస్థ
లమందు మాదిగవాని యింటివద్ద పొంగరాజులతూ వుండగా యీ వాడి
దగ్గరకువచ్చి అడిగి వాని వృత్తాంతరిగా వున్న కారణము యేమని అడుగగా
యీస్థలమందు పూర్వము నగ్రామం ఖస్త్రి అయి వుండి కాలు పేలు వుండేది
న్ని తరువాత కాలు పేటు సహా గ్రామము పాడు అయిన హేతువయావత్తు
వివరముగా తెలియచెప్పగా విని మేము ఇక్కడ వూరు కట్టుతున్నామని ఆస్థ
లమందున విభుకాలు వద్ది పేట స్థలమందు ఉత్తరమున అతిగంబ గ్రామనిర్మా
ణము చేసినారు. తరువాత భావ్యులతవ్వించి బాగా యతి మేర్పరచి చెర్వు
ఆపరానవున్న మండి ఇంత ఆఖ్యడుచేసి పాలము యేర్పరచినారు.

తదనంతరమందు వీరకృష్ణరాయదేవమహారాయల వారిమే
లుబడిలోను గ్రామమయ్యు పూరా ఆబాదు అయిన తరువాతను గ్రామస్థులు గ్రామ
ము మధ్యను చెన్నకేశ్వర పెరుమాళ్ల దేవాలయము కట్టించినారు. పత్తూరు
బందిగ్రామానుకు యీశాన్య భాగమందు యీశ్వరుని దేవాలయము పత్తూరు
బండి కట్టించినారు. విష్ణుదేవాలయము పాతివయారకడేరి చెంత్తరువున్నల
దివృత్సవమ్ము గ్రహాలు పోయించినారు.

పూర్వం చక్కగా వృత్సవము జరుగుతూ వుండేది. యిప్పు
డు దేవాలయము పాతమూలవిగ్రహములున్ను వృత్సవ విగ్రహములున్ను
గ్రామస్థుల వద్దనున్ను వున్నవి. ఆదేవళ్ళకి మాన్యం మండి యేమి లేదు
గనుక పూజలు నడవదు. యీశ్వరుని దేవాలయమందున్ను లింగానకున్ను
యిప్పుడు పూజ దు. గ్రామానకు ఆగ్నేయభాగమందు వేములమ్మ

దేవాలయము కట్టించినారు ఆయన వద్దవారికి మాన్యం గ్రామానవున్నది వసంత
పూజనడుస్తూవున్నది. తరువాత ఇమ్మడిదేవరాయలు సదాశివదేవరాయలున్ను
|| ఏలుబడివారి సూర్యవంశపురాజు మహారాజశ్రీ శ్రీరంగరాజు కుమారుడయిన నాగరా
జుగారికి సిద్ధవటము సీమ వృత్యార్జిగ నడిచేయప్పుడు గ్రామమువారి దేవస్థానము
లకు సమస్త వుత్సవములున్ను జరిగించినారు.

తరువాతను శ్రీరంగరాయలవారి యేలుబడి పోయినన్ను తరువాత
వీరవెంకటపతి దేవమహారాయలు వారున్ను యేలుతూ వుండేటప్పుడున్ను
గ్రామము సిద్ధవటము సీమపోనికి వెళ్లుతూవుండేది. అంతయుమట్లు వోసమ
స్థానికులు మట్లువారు యల్లమరాజుగారు ఆక్రమించుకొన్నది మొదలుకొని
మట్లురాజుల యేలుబడిపోయినన్ను తరువాత తురుష్కాణ్యము ప్రభుత్వము
మీరుజుమలాంజానున వారు సాదుల్లాఖాను యేలుబడివారితల్లు
నవాబు కేసరిసింగు రాజా పత్తేసింగున్ను వారు యేలుకున్నారు.

మయానా కడపనవాబులు ఉబ్బిదనబీఖాను మొదలుకొని
వికారిసంవత్సరము నరికిన నవాబు హలీంఖానుని ప్రభుత్వము ఆ షైరు
ఇర్పోవర్యంతమున్ను తరువాత శార్వరి సంవత్సరము లగాయతు సాధా
రణ సంవత్సరము వరకు బహదరు టిప్పుసులతాను ప్రభుత్వము పోయినన్ను
తదారభ్య సిద్ధార్థి సంవత్సరము వరకు మొగలాయి గోలకొండ నిజాముల్లి
ఖానువారి యేలుబడిపోయి విరోధికృత్తు సంవత్సరము వరకు సిద్ధవటము సు
బేదారు అఫీజు మహారి షత్తున్ను తరువాత ఆనంద సంవత్సరము వరకు
న్నుబటిగాని పన్నె ఉసదుల్లిఖాను మాంబాషత్తుగానున్న నల సంవత్సరము

వరకేలు అమీనూ సాహెబు వేములపడిహను పింగళ కాళయుక్తి రెండు సంవత్సరములున్ను బనగాని పల్లె ఉసదల్లిఖాను మూరిపత్తున్ను తరువాతను శిద్ధార్థి సంవత్సరమందు రాజా చందూలాలు బహాదరువము ఖాంత్రముగానున్ను యీగ్రామము శిద్ధవటము వారి మహానిర్దైనడుసూ్తా వుండెను. రౌద్రి సంవత్సరం మొదలు కాని శాలివాహనశకము ౧౭౨౩ ప్రమోదూత సంవత్సరము వరకున్ను పనియింగరేజు బహాదరు వారి వేములపడి హా జరుగుతూ వున్నది.

సదాశివరాయులు వేములపడినాడు గ్రామ కరిణీకము రాశి హాస్యదారుడు తనకు మూర్తి నువకళ్ళవాడు రావిపాటి వీరన్న అనే ఆయనకు యిచ్చి వి
13 వాహాము చేసి వివాహ కాలమందు కోటపాటి మిరాశి ఇల్లునికి ధారపోశి యిచ్చినారు. తదారభ్య తని వంశస్థులు అనుభవిస్తూ వున్నారు. నవాబు అబ్దుల్ నబీఖాను వేములపడి గ్రామ కరణం సుబ్బయ గంగిరెడ్డి గారు వ్రాశయులు వాసబడిదన వందములు యేర్పరచుకొని గ్రామానుకు దక్షిణ భాగమందు చెరువు త్వ్వించినారు. దురంస్తుగా వున్నది.

గ్రామానుకు ఉత్తరము వైపున మాలయ అనేవాడు కుంట కట్టించినాడు. అది మాలయకుంట అని చెప్పుకుంటున్నారు. అది షికస్తు అయి వున్నది పయిడికొండ అనే పర్వతానుకు తూర్పు గ్రామానుకు పడమట వైపున రెడ్డప అనే కాపు వక కుంట కట్టించినాడు. అది రెడ్డికుంట అని చెప్పుకుంటున్నారు. అది షికస్తు అయివున్నది.

పూర్వమున శిద్ధరాజులవారు కట్టించిన చెరువు త్వ్వీన వుప్పరవాండ్లు స్వర్ణగిరికి ఆగ్నేయము వైపున గుడిశలు కట్టుకొని వుండిరిగనుక అది వక పల్లె

14 యిది యిప్పుడు యీగ్రామమువలు వానికి మజరాగా నడుస్తూవున్నది. గ్రామ
కుపశ్చిమాన మిట్టపయిన కొండరు కాపులు ఇండ్లుకట్టుకుని వున్నందున ఇది
మొగుడపల్లె అని చెప్పుకుంటున్నారు. గ్రామానుకు యీశాన్యమందు పావు
క్రోసుదూరమున గ్రామకరణము వెంకటకామయ్యగారి పాలు మనోరుఖాం
డి మొలబడి వాను వెంకటాపురము అనే గ్రామము కట్టించినారు. అది యిన్ని
గ్రామము వానికి మజరాగా వున్నది.

గ్రామానుకు అష్టదిక్కుల యందువుండే కొండల వివరము.

౧ తూర్పుదిక్కున పావుక్రోసు మీద పెనాకనినది అవలివద్దన ము॥ పాన
పల్లె గ్రామం యిలాకే శిద్ధవటము.

౧ దక్షిణం పామిష్పము వానే స్వర్ణగిరి అనే పర్వతము దీనికి తూర్పున
విద్యన్మనో జ్ఞనామతే యాములకె తిగినవి. కాన బాళ్లు అనే ప్రసి
ద్ధం చెల్లుబతలవ్వ. వాటికి దక్షిణము విద్యమ్మనేమాచ వరపుకొండలు
ఆగ్నేరుతి పావుకోసు మీద కవమరాజగుడి పల్లె వంటిమిట్టవగయిరా
15 గ్రామములకు పాత్నిబాట. ఆతను మహాదాంగల భయముతలదు.

౧ గ్రామానుకు పశ్చిమం పైన వ్రాసిన కనుముకేం వృత్తరము ఆమకొండ
అనే పర్వతము యీవ్వాంరి పాంపి పేరవాకుంటి వృత్తరముగా ముప్పడే
కురుమలూరు గ్రామము దగ్గరనుంచి పశ్చిమం తిరిగి పెన్నపేరూరిపా
లము వానికి పోయినది

౧ వాయువ్య భాగమందు అర మరుగు దూరములనను ముప్పది కురు
మలూరు యిలాకే శిధవటం ఆగ్రామాన కూర్మగిరి అనే పర్వతం మీదన

గారద ప్రతిష్ఠ అయినది. యీశ్వరునిదేవాలయము కలదు.

౧ ఉత్తరములపై పునపరుగు దూరమునను యీశ్వరాంతికి మువ్వకే కురువు లంతికి పాలిమేర కుర్నులాంతి స్వామి వా పినాకినినది.

౧ యీశాన్యభాగమందు పరుగుదూరమున కుర్నులాంతిభూమివా పినాకినినది. — యీగ్రామమందు దేవస్థానములు.

౧ శివకేశవ దేవస్థానములు పూజలు లేవు.

౧ గంగదేవాలయము లేవుల మున్నదేవాలయాలకు పూజలు కలవు

౧ పృథ్విగిరి మీద పయిడి కొండరాయునికి ప్రతిఅప్పనని ప్రతిసని వారం

16 దీపం పెట్టుతారు. కొండమీద దేవాలయము లేదు. లింగము లేదు

వక కొయ్యస్తంభం మాత్రం పాతివున్నది.

యీగ్రామము యొక్క భూమియందు పండే ధాన్యాదులు.

౧ జొన్నలు తెల్లవి

౧ పచ్చ జొన్నలు

౧ రాగులు — ౧ పసుపు

౧ పెసలు పచ్చవి ౧ కొర్రలు

౧ సావి ౧ సజ్జలు

౧ శనగ

౧ వులవలు

౧ అలచందలు

౧ అనుములు

౧ పత్తి

౧ ఆముదాలు

౧ నువ్వులు ౧ ఆవ్లు

౧ కందులు ౧ వడ్లు

౧ గోగులు

౧ జనుము

౧ తెల్లవుల్లి

౧ మిర్రవుల్లి

౧ పొగాకు

కయిఫియ్యత్తు మవుజే పొన్నాపల్లె యిలాకే సిధవటము కుల్కర్ణీ అ
సువేలువారు కవిగిరి నల్లప్పరెడ్డి ఆదూరి కొండారెడ్డి వుభయులు వ్రాయించిన

శ్రీశైలమునకు దక్షిణ ద్వారమయిన శిద్ధవట క్షేత్రము యెక్క స్థళము వాయి శిద్ధవటానకు పూర్వభాగమందు అయిదు పరుగుల దూరమయిన పినాకినీనది తీరమయిన తూర్పుభాగాన పూర్వమందు అరణ్యమై వుండగా అరణ్యమును నరికించి పొన్నడు అనేవాడు పాకనాటి కొంపపల్లె నిర్మాణం చేసినాడు. మరికొన్ని దినములకు గ్రామం రూపయి వుండి శిధవటము స్థలమువానికి చెల్లుతూ వుండగా ఇది పొన్నాపల్లె అని జనులు చెప్పుకొనేవారు.

కొన్ని దినములకు గ్రామము ముక్కవ్యాధికి ప్రజలకు ఖిలము చేత పోయినందున గ్రామము పాడు చేసి యీనెత్తానకు వుత్తరము సామిప్యముగా వకచేను దూరమున వుగ్రామము కట్టుకున్నారు. విజయనగర సింహాసనాధీశ్వరుడయిన శ్రీసదాశివదేవ మహారాయులు రాజ్యపరిపాలన చేసేటప్పుడు వారి తట్టున శిద్ధవటము శీమ యేలుతూ వున్న తిరుమలరాజు అనే ఆయన శ్రీమన్మహామండలేశ్వర ముట్లకోన రాజుగారి పౌత్రులు యెల్లమరాజుగారి పుత్రులు అయిన తిరుమలరాజుగారికి నాయంకరానకుంగాను పొన్నాపల్లె గ్రామము యిందుకు పశ్చిమం పినాకినీనది అవతల అరపరుగు దూరమువున్న కోటపాడు గ్రామము యిందుము వుండుము భూమి మిన్నిపాలించయి వుగ్గా యీతిరుమలరాజుగారు పొన్నాపల్లెగ్రామము నూన్ని కోటపాటి గ్రామమందుల ౧౧౪౦ పాలము న్నువంటి

మిట్టగ్రామమందలి శ్రీరఘునాయకస్వామికి రథమహోత్సవానకున్ను
నిత్యఆరాధనకు బత్తెములకున్ను శాలివాహనశకము ౧౪౭౦ అగునేటి
ప్రమోదూత సంవత్సర అధిక ఆషాఢ శుద్ధ ౧౫లు సోమగ్రహణ పుణ్యకాల
మందు ధారపోసియిచ్చినారు. యిందుకు శిలాశాసనము వ్రాయించినారు.

ఇది యీ పొన్నపల్లె గ్రామానకు వుత్తరభాగమందు వక మర్రిచెట్టు
క్రింద యీ శాసనము వున్నది. యీ ప్రకారము దేవునికి నడుస్తూ వున్న గ్రామము శక
వత్సరములు ఆలంగీరు బాదుషా వారి అంతరపున తురకమీరుజుమలా వచ్చి
ఆక్రమించుకొనే పర్యంతము నున్ను జరిగినది. తరువాత మీరుజుమలావారి

- - - - - - - - - - - - - - - -

దక్షిణం సామెపు వ్యమున పసాకినది.
౧ నైరుతి పశ్చిమానను పసాకినది వాయువ్యమందున్ను నదిసామెప్ప
మందే వున్నది.
౧ ఉత్తరము అరపరుగు మీద యీ గ్రామము క్రింద మజరాకొన వానకెలు పల్లెకా
నికి అవతల కొంవి మిగుండ్ల మీరు అనే కొండ యీ వ్రాంతికి వుత్తర ఫల్గుమునకున్ను
సరిహద్దు.
౧ యీశాన్యమందు కొంవి మిగుండ్ల మెట్ట కొండను గలిసి గ్రామానుకు తూ
ర్పున వున్న వ్రాంతికొండకున్ను అంటి కొండే వున్నది. గ్రామానుకు యీశాన్యభాగ
మందు .... రమునను కొండపై నుంచి బత్తు కేనుము అనే మార్గము అవతల
వాఖిల్తం పాయుకొల్లు తాలూకా ల కాల్లు అనే గ్రామము వద్ద దిగుతున్నది
యీ గ్రామాన పండే ధాన్యాల వివరము –

౧ జొన్నలు ౧ పచ్చపెసలు ౧ వరి

౧ సజ్జలు ౧ ఉలవలు ౧ ఆముదాలు

౧ కొఱ్ఱలు ౧ కందులు ౧ అనుములు

౧ రాగులు ౧ అరుగులు ౧ అలచందలు

౧ వడ్లు ౧ ప్రత్తి ౧ నువ్వులు.

యీ పొన్నపల్లె గ్రామము యెవరివలన దాఖలు వివరము చెప్పసులతాను మొలబడి వారి ఇల్లు వెఎ స.వంస్తానికులు మళ్లు వారి స్థలము విడిచి పరారి అయివుండగా బాంతివారి పత్రవాడు సూరిగంగులు అనేవాడు ౧ బిద్దివాలుకాపు కస్తుడైన బాంతివారి బ్రాహ్మణుడు సుసర్ల సుబ్బరాయుడు ౧ యిద్దరు కొంతమంది ని కూర్చుకొని వీరయ్యాంతకము చేసి శిద్దవటము వెలు తాలూకాలో గ్రామములున్న నెల్లూరు శీమ తాలూకా గ్రామములు సహా దొడ్డక్కవుండేవారు

అప్పుడు యీ గ్రామము వీరసారే దోచుకొని పోయినారు తరువాత సుమిగలా యీ వారి తిత్తుపు సుబల రాజు బందూలాలు బహాదరు ప్రభుత్వములో పెద్దపల్లె పాళెగాండ్లు వల్ల శిద్దార్థి సంవత్సరములో గ్రామములు కొని గ్రామములో యిరూంసాహెబు అనే తురకను న్నమ అవతలాకని వాణ్లోన్ని యుద్ధరిని ఖూనీలు చేసి గ్రామము సమగ్రము లుఠాయించి దోచుకొని పోయినారు

కయిఫియ్యతు వ్రాసినప్పుడే పత్తూరుపాళెం యిలాకే మ॥ వెన్నూరుపా
ళె గారువాయిళ్ల పట్రవారు వంతెరఖాడి నాయుడు వగయిరాలు (వ్రా)యించిరి

విద్యానగరాభిధానమహారాజధానియందు రత్నసింహాసనాధీశ్వ
రుడై సాళువనరసింహదేవరాయమహారాయలు రాజ్యపరిపాలనచేస్తూ
వుండగా వారివద్దను బాలిజె పట్రవారు వంతెర కుమార ధూళాళుని
నాయుడు అనే అతను మూడువేల మందితో కూడా మహారాజుదగ్గర
కొలువుకొలుస్తూ సరదారుండయివుండెను.

అప్పుడు మహారాజు వేలుపడికోటకి ఒడకమెన్న వుండేటి
కడపకు వుత్తర భాగమందునను రెండు ఆమడల దూరమయిన పెరనిపా
ళెను ప్రభుత్వము చేస్తూ వుండేటి అంత్యారిగండ మన్నెగ ఖుపతి-సం
బెట పిన్నయదేవ మహారాజుల వారి జ్ఞాతి అయిన సంబెట వీరనార
సింహరాజుగారు సమస్థానము విదవిరోధించి పెరనిపాలెనికి ఆగ్నేయ
భాగమందు ఆమడన్నర దూరమయిన లంకమల అనే పర్వతమయిన మధ్య
గుండాల స్థళము ఆస్పదముచేసుకొని ముట్టుపట్టున పెట్టెలు కాపుచేసు
కొని తన సైన్యముతో కూడా అక్కడనె వుండెను యిందుకు పడమటి ప
రువునేలను రాజుల తిరువు అనే చెరువుకట్ట వేయించి మధ్యగుండాల
అనే స్థళము యందు తాము పెట్టించిన కోటకు పైకొప్పులు శక్తించి గుండాల
స్థలానకు పరమలు రెండు పరువుల దూరమున కోరగాలతెట్టు అనే
తెట్టు పెట్టించిన కోటకు వాయువ్య భాగాన రెండు పరుగుల దూరాన బాగా

దినమునందే తెల్లు బందోబస్తు చేయించి కోటకు పశ్చిమము వైపున నూ
రు పరుగుల దూరమున జిల్లెళ్ల తిప్పతో తిప్ప పెట్టించి యీ మూడు తిప్ప
లవద్దనున్న మందిని వుంచి తాను మద్దిగుండాల కోట స్థానమున వుండి
దేశమంతా ఖరారు చేస్తూ వుండగా యీ వర్తమానము నరసింహదేవ
మహారాయలు వారికి జాహీరు అయినందునను తమసాన్నిధ్యమందు వున్న
వంకర కుమార ధూళిబుసి నాయుణ్ణి పిలిపించి శెలవిచ్చినది.

నీవు నీ మందితో కూడా పోయి కడప దేశమందు పుష్పగిరికి
పడమర రెండు పరుగుల దూరమునను కామలాపురానికి పోయి అక్కడ
వుండి లంకమలను చేరివున్న సంబెట వీరనారసింహరాజుగారి వల్ల దేశము
కు చేటు కుండా ఆ దిక్కున కాశీరామేశ్వరాలకు పోయే మార్గాలను జను
లకు వుపద్రవము చేకుండా కాపాడుతూ మరిన్ని గ్రామాదులున్ను జాగ్ర
తగా కాపాడుతు వుండమని ఆజ్ఞాపించినందువల్ల ధూళిబుసినాయుడు
తన మందితో కూడానున్ను వచ్చి కామలాపురములో ప్రవేశించి వుం
డి సదరహు మద్దిగుండాల కోటకు పైకొప్పులయిన మూడు తిప్పమీద
నున్ను పోయి కొట్టుపెట్టి ఆ తిప్పల దగ్గర వున్న సంబెట నారసింహరాజుగారి
తాలూకు మందిని విరగ వాడిచి మద్దిగుండాల కోట అంతా విస్తరించి
[illegible]ము చేసినంతలో వీరనారసింహరాజు అక్కడ నిల్వ చేయలేక
ఆ స్థలము విడిచి ఉదయగిరి చేరెను.

ఆ తాగాయితు నుంచి పయిన చెప్పిన ధూళిబుసి నాయుడు తానే
ఆయన తిరిగి కామలాపురము చేరి ఖారా మార్గములున్న గ్రామాదులు

మొదలయినవి కాపాడుతూ తగినమందిని నిలుపుకొని వుండెను కాన్ని
దినములకు ముసలినాయుడు కాలము అయిన పిమ్మట అతని కుమారుడు
పెదరంగపనాయుడున్ను యథాప్రకారముగా గ్రామాదులు మాన్యాలు
మొదలయినవి కాపాడుతూ వుండెను.

తరువాత యీతని కుమారుడు ముసలినాయుడున్ను
యథాప్రకారముగానే మందితో వుండెను. అంతట కృష్ణదేవమహారా
యలు రాజ్యభారము చేస్తూ వుండినప్పుడు ముసలినాయుడు విస్తారము
మందిని కూర్చుకొని స్వామిద్రోహము తలపెట్టి రాయసంస్థానానకు తి
రగబాటు చేసివుండి మహారాజు ధాటికి దేశములో నిలువకాలేకను
దేశము విడిచి లంకమల అనే కొండస్థలానకు పోయివుండిరి.
అంతట శ్రీకృష్ణదేవమహారాయలు వారు ~~రాజ్యభారము చేస్తూ వుండినప్పుడు మహా~~
శ్రీ పుష్పగిరికి విజయము చేసివుండగా రాయలవారి సాన్నిధ్యమందు వున్నకొమ
రుసు తిమ్మయ్యగారి ముఖాంతరముగా రాయలవారికి శరణాగతుడై విజ్ఞా
పన చేసి పంపించుకోగా తిమ్మరుసయ్యగారు రాయలవారి వద్ద సమయము చూ
చి విచారించుకొని మాలా మనవి చేసి ముసలినాయుడు గ్రొత్తోసుకొని వచ్చి పాదా
క్రాంతులను చేసిన పిమ్మట ముసలినాయుడు శరణాగతుడై పుష్పగిరికి ఉత్త
రము పది పరుగుల దూరమున దువ్వూరి తాలూకా పోరుమామిళ్ల గ్రామము రా
యలవారి తరపున ప్రభుత్వము చేస్తూ వున్న రంగపతిరాజు అనే రాజకు
మారుని చేత అప్పయపేటూరి వుపద్రవము నను సహించలేక కామలాపురం
స్థలము విడిచి నామందితో కూడా వెళ్లిపోయి లంకమలచేరి వున్నానని మనవి

6 చేసుకోగా రాయలవారు దయచేసి మీకు యున్నటువంటి ఆక్షేపణ యేమంటావని అడిగితే
జీవనము దయచేయుమన్నారామని ప్రశ్నకి పాలివేర వద్ద చేసికొని యుండుటకు తూర్పు
భాగమందు దుర్వారి తాలూకా ఆ దరిపైనున్న పిరని పాటి పాలివేర పర్వత
మునున్నాయి తోగా వున్న అరణ్యము నరికి పల్లెలు కట్టుకొని యుండి పొలము వారు యేమి
పైయిరు ఆకరము అవుతున్నదో అది మీరు అనుభవించుకొమ్మన్నారని చెప్పుటే వీరే
కాశీ విశ్వేశ్వరాలకు పోయ్యేటియు మార్గము కొంపాడు తూ ఆ స్వామి ప్రశ్నగి
రి దేవుని ఉత్సవములు సాగిస్తూవుండమని శలవిచ్చినారు తమ సాన్నిధ్యమందు వున్న
మల్లాజుకిని ఆయనకు శలవిచ్చిన లాగు యేమంటే

ముసలినాయుడు కోరిన తాన్పున వుండుకట్టించుకున్నారని శలవి
చ్చి రాయలవారు కాశీ విశ్వేశ్వర యాత్రకు సాగిపోయినారు. అటుపిమ్మట మల్లా
రాజు ముసలినాయుడి వెంబడివచ్చి అరణ్యము యీ పత్తూరికింది కాశీ విశ్వే
7 శ్వరాలకు పొయ్యేటటువంటి బాటవాను బోడదిన్నె మీద పత్తూరు అనే గ్రామము భోయడము
చేసి గ్రామము నిర్మాణము చేసి మల్లాజుకెరువు అనితన పేరను చెరువు కట్టించి
కృష్ణరాయలవారి వద్దకు పోయి కలుసుకొనెను.

ముసలినాయుడు పత్తూరి గ్రామము వాగ్ర హోలు కట్టించుకొని
గ్రామము బస్తీ చేసుకొని కొన్ని దినములు దొరతనము చేసుకొని అనుభవించి
స్వర్గస్థుడాయెను. అటుపిమ్మట యితనికి కుమారుడు వృద్ధాండ బసినాయు
నినాడున్ను అదే ప్రకారము అనుభవించుతుంటూ వుండెను. తరువాత యిత
నికి కుమారుడు. రంగప్పనాయుడు దొరతనము చేస్తూ వుండగా పారివెంగప్ప
అనే బ్రాహ్మణుడు యీ దేశము పూర్వపాలము చేస్తూవుండిన పూడు పత్తూరి గ్రా

మానికి యీలాయంత మాత్రమయినా జమాబందీ షుర్క చేసి సర
కారుకు తీసుకోవలెనని యత్నం చేస్తే ఆగడ శ్రీకృష్ణదేవమహారాయుల
౪ వారు నిరాక్షేపణగా పరంపర దయచేసినారు అని రాయలవారు దయచేసి
న వేలుపాడు పరమానాలు అగుపరచగా చూచి యప్పటి ప్రకారం చేసినడి
పించినారు. తదారభ్య కడపనవాబు మయానా అబ్దుల్ నబీఖాను వారికి
సుబాయె పేష్కసు సున్నరంగప్పనాయుడు కొన్ని దినములు ధారతనం
చేసి చనిపోయిన తరువాతను ఆయన తమ్ముళ్లు అప్పలనాయుడు చిన్నమనా
యుడు సున్న పూర్వము ప్రకారముగానే అనుభవించుకుంటూ వుండెను.

కడపనవాబు అబ్దుల్ నబీఖాను వారి యేలుబడిలో గుర్రంకుం
దినిర్వహించి పత్తూరు గ్రామానికి సీడావేయించి యీగ్రామము యెన్నారి
తాలూకా వారికి ఇనాముకట్నముగా సర్కారుకు పేష్కషు చెల్లించెను సర్గా
ర్దము చేసి యీ ఉంపత్రావ్యాడని గ్రామ యిన్నాటి యీశ్వర మాన్యాలు
వహించి పాలించినారు తాలూకా వారి ఇనాము చేసి యీ గ్రామాదుల
వారికాపని మాన్యాలు బ్రాహ్మణ మాన్యాన బ్రహ్మరుసుము వగయిరా అనుభవిం
చుకొని వుండెను అని తెలుపు యిబ్బడిగను అబ్దుల్ నబీఖాను యేలుబడి
౧ ఆఖరు వరకు ఇదే ప్రకారముగా జరిగినది.

తరువాతను వుద్ది ప్రకారముగా అప్పలనాయుని కుమా
రుడు బసినాయుడు చిన్నమనాయుని కుమారుడు బోడినాయుడు వీరుగ్రా
మమును యిప్పటివలెనే ధారతనము చేసుకుంటూ సరకారుకు యీలాయి
ష్టివరహాలు చెల్లించుకుంటూ వుండగాను నవాబు అబ్దుల్ నబీఖానుకడప

హోదాలతు చేస్తూ వుండి సదరు బసినాయన్ను బూడినాయన్ను యిద్దరిని పిలిపించి మీ గ్రామము మీద షవుంబుదారీ కట్టుమలు గా యిజారాధారా వలసేది అని యీలాగు పంద్రా మోడీని గ ౧౦౦ నూరు వరహాలు యిజారా తీసి మొత్తాదు గ ౩౭౦ ముసర్లాలు యీరాభయి వరహాలున్న శాలివాహనశకము ౧౨౦౦ విళంబి సంవత్సరము ఆఖరున దాఖు అబాంబానుదౌలతు ఆఖర వహ్ని పర్యాంతము సర్లా నడచినది.

వికారి సంవత్సరము హేఖ పాదరు వళ్లిశవుకట్టుకున్న తరువా తను మీరుసాహేబు వళ్లి సదరు బసినాయన్న బూడినాయన్న పిలిపించి గ్రామము మీద యీలాగు పంద్రా మోడీని గ ౧౦౦ నూరు వరహాలు యిజారా చేసి షేకుతోను గ ౪౭౦ వరహాలు తీసుకున్నారు. యీ ప్రకారము శాలివాహన శకము ౧౨౦౪ అగు పరాభవ సంవత్సరము వరకున్న టిప్పుసులతాను మేలుబడి పాసనడె ప్రకారము నడచినది.

అంతట పరాభవ సంవత్సరము నే మహారాష్ట్రుల తాలూకు హైదరునాయకు వచ్చినప్పుడు పట్టూరు గ్రామము దాఖి తగలవెట్టిపోయిరి తరువాత టిప్పుసులతాను మేలుబడి పాను పంద్రా మోడీని గ ౬౪ యిజారా చేసి యీలాగున ౫౧౪ వరహాలు సరకారుకు తీసుకుంటూ వచ్చినారు యిదే ప్రకారము సౌమ్య సంవత్సరము వరకు సులతాను మేలుబడి పానున్న సాధారణ సంవత్సరము తాగాయితు శాలివాహనశకము ౧౨౧౧ సిద్ధార్థి సంవత్సరము వరకు వెలుగలాం యీ పాళెగారు తాండాని జమ్లి మానువారి మేలుబడి పానున్న నడచినది

వరకు మహాకుంపినీ యింగిలీషు బహదరువారి యేలుబడిని రౌద్రిసంవత్సరం
॥ శాలివాహన శకం ౧౭౨౩ దుర్మతిసంవత్సరము వరకు కర్నల్ మన్రో దొర
గారు సంవత్సరము ౧౨౧౦ ఫసలాంటి యిరువై వరహాల ప్రకారము ఖ
మామందిని పేష్కషు చేసి దగనుక ఆ ప్రకారముగా చెల్లించుచూ వుండిరి

దుందుభిసంవత్సరములో పయిమాయిషీ ప్రకారము తారు
వారి వయిన మెకత్రరు రవాతీబులు ౧౩ నాను గతి గచ్ఛం దార్ధాయి గోత్ర వ
భయము ముఖచ్ఛాలు గ౧౫ు ల వర్హాయితు తీసి గ్రామమును సారప్పనాయ్డు
బాడినాయడు బిళినాయుడు వగయిరాలకు ఖావుస్తు చేసినందున అదే
ప్రకారముగా సరకారు పయికం చెల్లిస్తూ సరకారు వారికుం ప్రకారము తా
ము అనుభవించుకొంటూ శాలివాహనశకము ౧౭౩౩ ప్రజోత్పత్తి సంవ
త్సరము వరకు అనుభవిస్తూ వున్నారు.

పాది వెంకప్పగారి ప్రభుత్వము చేసి ఆము తొలిపేటు వృధ్ధు
పత్తూరు గ్రామానుకు పూర్వభాగమందు కూనాపాలియు అనే కొత్తపల్లె
॥ కట్టించినాడు. అదికూడా నే వారిపల్లె అని జనులు వాడుకొంటూ వున్నారు
మ॥ యు ఖుతూరు పాతి ముజరా అయినదున్నాపున్నది. ఆ పల్లె పత సాలె
లో ప్పసులంపానవ యేలుబడిన ప్లవంగసంవత్సరములో తిప్పిరెడ్డి పల్లె పావెగాం
డ్లనారసింహనాయుడు వారు వల్ల దోచుకపోయినారు.

మవృజే మఖుతూరుకు దక్షిణమున పాఖు అఖ్యవేన బొకా
ము యేలుబడిలో మ పట్టుపాటి వెంకయ అనే వాడు పల్లె కట్టినాడు. అదిపట్టు
పాటి పల్లె అని చెప్పుకొంటూ వున్నారు. గ్రామము వారికి ముజరా అయినదున్నది

ప్రాంత్యము పొందె వెంగప్పయానేము వ్యవహారము చేస్తూవుండగా రం
గప్పనాయఁడ్లు అప్పలనాయుడు అనే పుత్రులు నాయుండ్లు మువృత్తే పుల్లారి
పొలము వారి కొంత పొలము గుత్తకు తీసుకొని ఆభూమి మీద పల్లెలు కట్టిం
చిన వివరము

౧ రంగప్పనాయుడు కట్టించినది రంగాపురము.

౧ అప్పలనాయుడు కట్టించినది అప్పనపల్లె

౧౮౦ ఫసులతాను తేలుబడిన ప్లవంగసంవత్సరములో త్రిపురవరము
13 బోసిరెడ్డి అనే కాపు పల్లె కట్టించినాడు. అది బోసిరెడ్డిపల్లె అని చెప్పుకుంటు
న్నారు. ఆపల్లెము మజుకూరు కొత్త మజరాగా నడుస్తూ వున్నది.

మువృత్తే మజుకూరుకు దక్షిణభాగమందునను మయానాకేడ
పన వారి ప్రభుత్వములోను దాయుంఖాను అనే తురక పల్లె కట్టించినా
డు అది దాయుంఖానుని పల్లె అని చెప్పుకుంటున్నారు. యీపల్లెము మజు
కూరు కొత్త పయిమోజుణీ అనుకుంటు అయినది. యీగ్రామములో యెక్కువ భూ
మియందు పయిరులు అవశ్యకాన్నాదులు

౧ రాగులు ౧ జొన్నలు ౧ పెసలు ౧ ఆముదాలు ౧ నువ్వులు ౧ కందులు
౧ పొగాకు ౧ సజ్జలు ౧ ఆరుకెలు ౧ బుడెగెలు ౧ మినుములు ౧ వులవలు ౧ య
ర్రగడ్డలు.

యీగ్రామమునకు తాలూకా చెన్నూరు పైకి మోజె ముగడాలపల్లెమిట్ట
మండి రాయి తెప్పయించు పతాకము చేయుచున్నారు

శిద్ధవటము కైఫియ్యతు యొక్క సారాంశము - శక సంవత్స
రములు తో కిందా ఉమలులు వారిగా షవారా

---

౧ దుష్యంత మహారాజు

౧ భరత మహారాజు

౧ యితని వంశస్థుడయిన శంతన చక్రవర్తి

౧ యితని కుమారుడు విచిత్రవీర్యుడు

౧ యితని కుమార్లు ధృతరాష్ట్రుడు పాండురాజు

౧ యీ ధృతరాష్ట్రుని కుమారుడు దుర్యోధనుడు

౧ పాండురాజుకు జ్యేష్ఠ పుత్రుడు ~~కుమారు~~డు ధర్మరాజు

౧ అర్జునుని మనుమడయిన పరీక్షిత్తు మహారాజు

౧ యితని కుమారుడు జనమేజయుండు

౧ యితనికి శతానీకుడనే కొమారుడు

౧ యితని కుమారుడు అశ్వమేధం

౧ యితని కుమారుడు మహాక్షేమేంద్రుడు

౧ యితని కుమారుడు రాజనరేంద్రుడు

౧ యితని కుమారుడు సోమేంద్రుడు

౧ యీ సోమేంద్రుని కుమారుడు నృత్తుంగభుజుడు

౨ ౧ యితని కుమారుడు నందన చక్రవర్తి

౧ యితని కుమారుడు లక్ష్మణసింగు

౧ యితనికుమారుడు క్షేమశాంతుడు

౧ యితని తరువాత ఖర్వ్యావహారి

౧ యితని తమ్ముడు విక్రమార్కుడు

౧ మరికొన్నిదినములకు పూర్వచిత్తలపదేవుడు యితని ప్రధాని శ్రీ
మన్మహామండలేశ్వర భుజబల వీరనారాయణ ఆహవమల్లదేవుడు
యిందుకు దాఖలా దువ్వూరు తాలూకా తంగటూరి సోమే
శ్వరదేవాలయములో శాసనశకము ౧౦౭౨ ప్రజోత్పత్తి సంవత్సరము
న శ్రీ మూలస్థాన పాపవినాశన దేవాలయముకు తట్టియి యితని గురు
వృషాస్పద తపోధన చేయ్యారు తమ గురువు పేరను శివాలయము
న్ను కట్టించెను. *

పొత్తపి రాజధాని మల్లదేవుడు సోమదేవుడు అనేరాజు
లు ప్రభుత్వము చేస్తూవుండగా సిధవటము తాలూకా దాంగలు
సానివద్ద శిలాశాసనం శకం ౧౦౭౧ ప్రమాది సంవత్సరమందు వెల్లు
రు భుజబల వీరనల్ల సిద్ధిదేవ చోళమహారాజు వీరప్రధానులు సంధి
3 విగ్రహ రేమణా పెగ్గడ పోతన పెగ్గడ యీ పయిన వ్రాసివుండే మల్లి
సోమరాజులతో యుద్ధము చేసి వీరలక్ష్మిని గైకొని తమ అన్నరేమణ
పెగ్గడకున్ను తనకున్ను ధర్మముగా పర్వతమల్లికార్జున చతుర్ద్వా
రంబులందున్ను అఖండదీపంబులు పట్టంబులు మొలుకల్లు పెట్టి యిదిగాక
రేమణ పెగ్గనికి ద్వారవూంబుకు ధర్మముగా వారిసు పుత్రుండై సంధి
విగ్రహ కామన పెగ్గడ వాయుజ విష్ణుప్రతిష్ఠ చేసి పదివుందిబ్రాహ్మ

లకం వృత్తులు యిచ్చినాడు

౧ యీ నల్లసిద్ధిరాజు దినములలోనే వుత్తరదేశము రామగిరి మొదలుగా వచ్చిన పెదవీరమల్లరాజు చినవీరమల్లరాజు వీరు వుభయులు యుద్ధమునకు తూర్పు నావంశ లగండివద్ద మల్లెంకొండ యనబడిన మొగిలిపేనకు పంచలింగాల ప్రతిష్ఠితెయుంచి యిందుకు పశ్చిమంపిరకిని తూర్పుమందు యింగాలకోటకట్టించి గ్రామములున్నూ యిస్తె చేసి కాని నల్లసిద్ధిరాజుకు పరాజయముగా పొత్తపి యుద్ధానకు పోయి యీ వుభయులున్నూ యుద్ధములో వీరస్వర్గం పొందినారు.

యీ పెద్దవీరమల్లరాజు కుమారుడు శివమహాదేవరాజు యింగాలకోటలో ప్రభుత్వము చేస్తూ వుండగా యితని బావమరిది రామదేవ మహారాజు కుమారుడయిన గంగరాజు వుత్తరదేశమందు వుండవ కోట ప్రభుత్వము చేసిరాజుకున్నూ తన తాత అయిన మల్లరాజుకు కలిగిన వున్నపగ తీర్చుకొనే నిమిత్తమై యిక్కడికి పోయి వుండువకోట మీద యుద్ధము చేసి వుండవ తాత రాజు అనేవానిని పట్టుకొని వచ్చి యింగాలకోటలో బంధము చేసి తానున్ను యుద్ధరంగమందు గాయము పడి వుండెగనుక యింగాలకోటలోనే దేహము విడిచెను

యీ నల్లసిద్ధి బొల్లరాజు ప్రభుత్వములోనే తాలూకు మజుకూరు అమరాంపాయకట్టు వెలూరు ప్రభువుల వీడు అనే గ్రామమందు బ్రహ్మనాయకునికి దాక్ష్యమున వద్దె ప్రభువుల బ్రహ్మరెడ్డి అనేవాడు కొన్నిదేశములకు ప్రభుత్వము చేస్తూ వుండెను. ఆ నిమిత్తం పంచి వీడు తాలూకా బద్వేలు లో శిథిలమయిన శాసనము వున్నది

యీ నల్లసిద్ధి బొల్లరాజు ప్రభుత్వములోనే కారిదేశములో యాదవమ-

ద్బు వృద్ధైన కొలమరాజు ౧ యితని పినతండ్రి పోలమరాజు ౧ యీ పోలమ
రాజుకుమారుడు కరిఆవులరాజు ౧ వీరు కొన్ని గోగణములను పర్వత ప్రదేశ
ములందు మేపడానుకు పల్లవరి బోళరాజులకు యిచ్చేటట్లు నిర్ణయము పరచుకొని
కొన్ని దినాలు జరిగిన పిమ్మట గోసమూహములకు బోళరాజు రాజ్యంలో
వుండే కిరాతకులవల్ల వుపాధి సంభవించెను గనుక నల్లసిద్ధిరాజుకు పల్లవ
యిచ్చేదం వరాను కాన్పందున నల్లసిద్ధి బోళరాజుల వారి వియ్యపు ప్రధాన
డయిన బ్రాహ్మణుడు రణతిక్కన యితనికే ఖడ్గతిక్కన అనే పేరు కలిగినాతడు
కాంతసైన్యము తో వచ్చు కొలమరాజు తో యుద్ధము చేసి రణతిక్కన వీర
స్వర్గమును పొందెను. యీ రణతిక్కన మీద భట్రాజు చెప్పిన సీసపద్యము.

సీ:- ధైర్యంబు నా మేన దగిలి యుండుట చేసి
 చలియించె మందరాచలము దరిగె
గాంభీర్యమెల్ల నా కడన యుండుట చేసి
 కొంకుచు చేవార్ధి కట్టుబడియె
అలలక్ష్మి నా యంద అలరి యుండుట చేసి
 హరి బోయి బిచ్చాన వుండిగె కొనియె
ఆకారమెల్ల నా యందు యుండుట చేసి
6 మరుడు యూర్చుటి కెంటు మంటగ్రాగె

యీ ప్రకారము నాలుగు చరణాలు చెప్పగా యెనిమిది వేల వరహాలు భట్రా
జుకు యీనాం యిచ్చి జీవము విడిచేటప్పుడు తన భార్యలతో ఆ భట్రాజు
కేడవ నాలుగు చరణాలు చెప్పును గనుక తిరుగ నాలుగు వేల వరహాలు యిచ్చి

మని చెప్పి ప్రాణం విడుచుచున్నందున ఆదే మేరకు భద్రాజు తిరిగి వచ్చి
యుతిగీతలు చెప్పినది.

చిక్కదండనాధ దేవేంద్రప్రభువులు దేవరు గురువెరిగె నగ ప్రభుతిరుగుడుగె
అబ్బదకేల్లు బూసె అచ్యుతక్కర దారె మరుడు మళ్ళుబెట్టె మగలరాను.
అని చెప్పగా చిక్కన భార్య్యలు తల్లిన్నిబాలా వారుశంపొంది నా
లుగు వేల వరవరిలు యున్నారు. కాశ్యప గోత్ర సూర్య్యవంశోద్భవుడైన
కావేరితీరమందవి వరయూరి పురవరాధీశ్వరుడైన శ్రీమన్మహామం
డలేశ్వర గండగోపాల తిరకాళత దేవ చోళ మహారాజు నెల్లూరిపట్టు
ణమందు సింహాసనాధీశ్వరుడై రాజ్యపరిపాలన సేయుచుండు కాలమున
ముముకులోరు పౌత్రులు పాయకేల్లు వియ్యవై పట్టపరావి గ్రామానకు వృత్తి
భాగమందు పినాకిని తీరమందు పాండుదేవాలయములు పట్టున పపేప
రావి పరశురామేశ్వరునికి నిత్యధూపారాధన నైవేద్యములకు యిరువైమ
7 డియిచ్చినట్లుగా శిలాశాసనము శకవరుషంబులు ౧౧౩౬ సంవత్సరము
నాడు వేసిన శాసనము వున్నది.

౧. సకవి పాయకేల్లు బెండువాయి అనే గ్రామానుకు తూర్పు పినా
కిని తీరమందువుండే శాసనం ౧౧౮౨ కాంచీపురపురాధీశ్వర గండరగండ
చైవాని చోడపుర ద్రావిడరున్నె గళవాతి ముకాళ తిళకము మహారాజు కాంచి
నగరమందు రాజ్యము సేయుచుండగాను శ్రీమన్ మహామండలేశ్వర
ప్రధాని కామరాజుకుమారుడు అరితురి పురవరాధీశ్వరుండైన కాశ్య
రాణయుకుండైన కంఠి మనాయకుండు అరుణాలభల్లగా నాతికి చెందు

అనే గ్రామము యిచ్చినట్టుగా వ్రాసి యున్నది

౧ తాలూకా మజకూరు కొత్తూరు పాయితట్టు వేంగూరి అనే గ్రామ మొప్పం దే శాసనం శకం ౧౧౧౩ హేవిళంబినామ సంవత్సర తతితకావేలాతిలకవి కాలకుల రత్నప్రదీపక వరయూరి పురాధీశ్వర కాశ్యప గోత్ర పవిత్ర కాంచీపు రత్రినేత్ర శ్రీమన్మహా మండలేశ్వర గండగోపాల తిరుకాలత దేవచోళ మహారాజులు గారు రాజ్యప్రతిపాలన చేయుచుండగాను శ్రీమన్మహామం డలేశ్వర మకుటకాంటి కాడుప ద్వివంశావతారుండైన జగదాళ్వ గుడ్డవీరనా
౪ రాయగా కావుదేవ మహారాజునకు నిబహృత్యుండైన నల్లసూరప్పనా యుండు వేగూరి మల్లినాథదేవుని ప్రతిష్ఠచేసి ఆ దేవుని అంగరంగవై భోగానకు భూదానము యిచ్చినారు.

యీ చోళమహారాజుల వంశీకుండైన భుజబల బిజ్జ చోళమహా రాయలు గారు కొన్ని దినములు రాజ్యమేలినట్టుగా తాలూకా మజకూరు సగతిపాయితట్టు తూడూరు అనే గ్రామములో శిద్ధినాథదేవునికి బిజ్జా పురము అనే గ్రామము యిచ్చినట్టు వ్రాసి వున్నది గాని శక సంవత్సరము శిథిల మైనందున అగుపడలేదు.

౧ సిద్ధవటం కసబా కోటలో సిద్ధేశ్వరుని దేవాలయము గోపు రము పట్టున అరవగ్రంధాక్షర శాసనము. మొదల చతపంక్తి హోత్రిభు వనచక్రవర్తి అని వ్రాసి వున్నది. దిగువ చోళమండల మండలి పస్త్రము రాజ్యమయిన పాకనాడు పొత్తపినాడు సిద్ధవటము సీమలున్ను మొ లుతలాప్రాంతముగా కొండదేశ మండలములు మల్లదేవు ఆలుమల్లదేవుడు

జయించి తప్పవులులు ఖుప్పుకొని పశ్చిమ తుంగభద్రానదికి వుత్తరదేశా
ధిపతి అయిన కుమారోత్తుంగ రాజేంద్రచోళరాజును నరికి పూర్ణ్వ మరిన్ని
౧ మెలుతురూ వుండే మధురాంతోయు పొత్తపు చోళరాజునున్ను జయించి
సంతోషముతో తన్నశిత్తప్పనాయకుని వేమనల్లూరు అరవవిమారి అన్న
ఖండారిన్ని బత్తప్పనాయకుని అన్నస ముస్తసేనాధిపతి అయిన తంత్రపా
లపిత్తినాయకుండు తన్నుమేనే దారకుం పుణ్యముగాను గొప్పురములు క
ట్టించెను. శకం ౧౧౪౩ తాలూకు మజుకూరు మెూతేఘ్యాం యుగ్రామము
జ్యోతిగ్రామానకు దక్షిణముందు వుండే శిద్ధనాధ దేవుని దేవాలయమం
దువుండే శాసనము ౧౧౬౫ షువంగ సంవత్సరమందు శ్రీమన్మహా మండ
లేశ్వర త్రైలోక్య మల్లభుజబల వీరనారాయణ రాయదేవమహారాయ
లు కలుకలు పురమందు రాజ్యము చేయుచుండగాను తక్కొరసంగయ్య
దేవమహారాజు రాజ్యము పరిపాలన చేయుచుండగాను వారికి నిజభృ
త్యుడయిన జంతిరామనాయకుండు జ్యోతిశిద్ధనాథదేవునికు ఓ గొప్పు
రము కట్టించెను.

౧ యూసంగరాజుగారి యేలుబడికొనే తాలూకా కొమజుకూరు
మెూం తనాలుకా తెల్లె మజురా కొజాపేటవాని విష్ణుదేవాలయము వ
౧౦ ద్దశిధిలమయిన శాసనము శకం ౧౧౨౦ కాలకే సంవత్సరమందు త
క్కొరసయ్య దేవమహారాజుల నిజభృత్యుడయిన అప్పప్పనాయకుడు
తమమామ పుత్తిరామినాయునికి పుణ్యముగాను జ్యోతిసిద్ధనాథ దేవుని
కి త్రి వైశ్వేశ్వరునికి మంత్రపుష్పానికి యిచ్చెను. యింవలకేను పడవేదు

౧ తే॥ ముద్ద్యాళతాలూకా మౌ॥ నంయతకూరు అనే గ్రామములో వుండే
శాసనము శకం ౧౧౮౧ సిద్ధార్థిసంవత్సరమందు గణపతిదేవమహారా
జు రాజ్యము చేయుచుండగాను పయిన వ్రాసిన గంగదేవమహారాజు
రాజ్యము పరిపాలన చేస్తూవుండగా యితనితోడబుట్టుగ కుమారుడు
జన్నగదేవమహారాజు రాజ్యము చేయుచుండగా మౌ॥ ముఖుకూరు
గ్రామము గంగరాజుగారి పట్టణము ౯ వ అరుద్దై యెనిమిదివృత్తుల
బ్రాహ్మణులకు శ్రోత్రియం యిచ్చినట్టుగా వ్రాసియున్నది.

౧ ముదూరు తాలూకా మౌ॥ అన్నలూరు కొమరాకు గ్రామమెత్తమం
దు బయట శిలాశాసనం వేశినశాసనం శకం ౧౧౮౩ దుర్మతిసంవత్సరం
శ్రీమన్మహామండలేశ్వర కాంబపురవరాధీశ్వరుండైన భారద్వాజస
గోత్ర కేదంబరాయ భూమిదేవ మహారాజులకుమారుడు బ్రహ్మరాక్షస
॥ సిద్ధయదేవమహారాజు చతురంగబలసమేతుండై సిద్ధవటానకు
తూర్పు రెండుఆమడ దూరమున పూర్వం వున్న సోమశిలపట్టణమువ
ద్ద పెన్నదిగి వుండగా పయిన వ్రాసిన గంగదేవ మహారాజుకు మేనల్లుడైన
శ్రీమన్మహామండలేశ్వర మురారి నారాయణ బలమెత్తు గండపెండేర జన్న
గదేవ మహారాజు చతురంగబలసమేతుండై యెదుటపోయి సంతలువృ
భయులకు సోమశిలవద్ద యుద్ధమై బ్రహ్మరాక్షస సిద్ధయదేవమ
హారాజు వైకుంఠప్రాప్తుడాయెను గనుక యీ సంవత్సరమందు జన్న
గదేవమహారాజు శాసనము వేయించినారు. ఆ శాసనమందు బ్రహ్మరాక్షస
సిద్ధయ్యదేవమహారాజులకు పూర్వముగాను అన్నలూరుగ్రామాన భూమియు

లింగమును ప్రతిష్ఠ చేయించి ఆ దేవుని అంగరంగ వైభోగాలకు వృత్తులు యి
చ్చినారు.

సిద్ధవటము తాలూకు మ్రొంబళం పాయకట్టు మౌ॥ బల్లవపట్నగ్రామా
నుకు దక్షిణం పినాకినితీర మందు పాండుదేవాలయము పట్టున శిథిలమై ప్ర
థమ భాగము రాయి పగిలిపోయి వున్నందున శింహాసనాధీశ్వరుండైన దాని పే
రు తెలియకపోదు.

12 శక వరుషంబులు ౧౧౨౭ క్రోధన సంవత్సరమున యింబోళరాజు
లవారి ప్రధాని దేవప్పరాజు పెరుమాళ్ళరాజులన్ను పాత్తయ్యనుం పెరియపి
ళ్ళనాయుడున్ను కార్యదక్షులై వుండి తమ్ములైనయేగురు రాజులకున్ను రాజ్యా
భివృద్ధికారకుదరిశన ముక్తి జ్యోతి సిద్ధనాథుని సమీపమున బువ్వలంక
(శ్రీ) మల్లేశ్వర దేవర సత్రమునకు వృత్తిని ముత్తం జవ్వాలపట్నస్థల
సుంకము హోదెలకు మాడు తూములు వృత్తులు ఇచ్చిరి ఇత్తినిపు. ఇది
పొత్తలింగడు నడుపంగలవాడు.

తాలూకు ముఖుతారు అహాంమా పాయకట్టు మౌ॥ వీరపల్లెకు
నిరుతి భాగమున అరపరగుదూరమున లంకమలకు తూర్పురంగం
పల్లె అనే బోసిరాతు గ్రామసెత్తు మందు పాండుభావి వద్ద వుండే శిలాశాస
నము శకం ౧౧౨౮ అక్షయసంవత్సరమున శ్రీ వున్న హోముండవేశ్వర గండ
పెండేర ములరాయి నారాయణ బ్రహ్మరాక్షస జన్నయ్యదేవ మహారా
జు పానుగల్లుపట్టినాండు ప్రూంగినాండు మొరువకలి మలరికినాండు భూ
రబది ముల్లగ్నైనసమస్త దేశములున్ను రాజ్యభారము చేసి మేలుభూము

డలాంక శ్రీ మన్మహామండలేశ్వర ప్రధాని పెరుమాళ్లదేవుండు రాజ్యము పాలిస్తూవుండగా జన్నయదేవ మహారాజు పంపాన ఆదిరాజుకు వృత్తముగాను శ్రీలంతె మల్లేశ్వర అంగరంగభోగానుకు లంకలూరు గ్రామం యిచ్చినారు.

3 పూర్వం అహా హాంపాయకల్లు ప్రభువులవీడు అనే ~~పాయక~~లు గ్రామమందు వడ్డ ప్రభువుల బ్రహ్మారెడ్డి వారి వంశీకుడు వడ్డరాజు సగిలపాయకల్లు మొ॥ వలాడపూరు గ్రామానకు పాయలువ్యాభాగమందు యీవడ్డరాజులు మేనుగలు కల్లు కొని కొన్ని దినములు రాజ్యపరిపాలన చేస్తూవుండినంతలు అనుమకొండ దేశమందలి హోరుగంటి పట్టణమందు సింహాసనాధీశ్వరుండైన కాకతీయ ప్రతాపరుద్ర మహారాజు రాజ్యభారము చేయుచుండగా యీదేశం సాధించి సదరహువడ్డ ప్రభువులతో యుద్ధము చేసి వారిని పరాజయము పొందించి తాను విజయలక్ష్మిని పొంది ప్రభుత్వము చేస్తూవుండి శ్రీ [illegible] నాధ దేవునికి ప్రసాదపురం అనే గ్రామము యిచ్చినట్లుగా శకం ౧౧౭౦ విభవ సంవత్సరమున తాలూకు ముఖుతూరు సగిపాయకల్లు అబ్బూరు గ్రామానకు దక్షిణం పాడుదేవాలయము వెను కో శాసనం వున్నది.

పయిన వ్రాసిన కాకతీయ ప్రతాపరుద్రదేవ మహారాజుల ప్రభుత్వము హో యీప్రదేశమందలి ప్రభుత్వము తీసుకొని వున్నరాజుల వివరం అహా హాంపాయకల్లు వెలూ॥ వీరపుల్లకు యీశాన్యభాగమందు బ్రహ్మరాక్షస జన్నయ్య దేవ మహారాజులు వేయించిన శాసనము బద్దివాలు

తాలూకు పెదపసుపుల పోచెన్నేమరాజు రాకంఠాపురము ఖిలాసుగ్రామ పొలం సరిహద్దువాని శకం ౧౧౭౬ ప్రమోదూత సంవత్సరం లంకలూరు అనే గ్రామం లంకమల్లేశ్వరునికి యిచ్చినట్లుగా వ్రాసి వున్నది.

14 శ్రీమతు గండపెండేర అంబదేవ మహారాజులు రాజ్యభారం చేయుచుండగా వారివద్ద ప్రధాని శ్రీమన్ మహాప్రధాని గాన్నెరయ్యం గంగదేవయ్యగారు కార్యదక్షులై వుండి తాలూకా మలుకూరు వ్యాంబుల పాయకట్టు రావుల తాలం గ్రామస్తులకున్ను బాడిపర్లవారికిన్ని వారి మేర వివాదము వచ్చివుండగా వారి మేరనిర్ణయించి వేయించి శాసనం శకవరుషంబులు ౧౧౯౨ వికృతి సంవత్సరము వా పఖున వ్రాసిన గ్రామాదుల సరిహద్దు చిరువు కట్టిన శిలాశాసనం వున్నది.

బ్రహ్మరాక్షస గంగరాజు తిరుపతిదేవ మహారాజులుగారు పాములపట్టణం మందులరాజధాని చేసుక వుండి గాశీదాటానుకుల పర్యంతాన్ని దేశములు ప్రభుత్వము చేస్తూ వుండగా తాలూకా మలుకూరు మామిడిపల్లి పాయకట్టు కడపే పల్లె గ్రామానుకు దక్షిణ భాగము పొలములో వుండే శాసనం శకవరుషంబులు ౧౨౨౮ ప్రాభవ సంవత్సరము అని కొన్ని అక్షరాలులు వున్నవి గాని శాయి శిథిలములై వుండేటందువల్ల విశదముగా తెలియ లేదు.

శ్రీ పన్నగామండ వేశ్వర మండలాల బ్రహ్మరాక్షస గండపెండేర అంబదేవ మహారాజుల కుమారుడయిన త్రిపురాంతకదేవుడు శ్రీసిద్ధనాథ దేవునికి అంగరంగ వైభోగాలకు వరిగుంట గ్రామం సంతవుసహి

తే మొగాయిచ్చినట్టున్ను, కొన్ని వృత్తులు యిచ్చినట్టు శకవరుషంబులు
౧౪౬౬ క్రోధిసంవత్సరమందు వేయించిన శాసనం వున్నది.

౧ తాలూకె మఖుతేదారు సగళాపాయకట్టు మౌ॥ బెండపాయివ్
ని మొజరా చెలిరాగు పాతనూతనములఅనే గ్రామునెత్తంభావివద్దవుం
కొడెశాసనం శకవరుషంబులు ౧౪౮౧ అగునేటి సిద్ధార్థినామ సం॥ యీప్రతా
ప రుద్రుని ప్రధాని అయిన కొండకాలనాయకులయిన తిమ్మనాయకుల్లంగారు
సగపాలూరి మొదలైనటువంటి భూమిప్రభుత్వము తే సర్వే వుండగా ఆయన
తమ్ముడు రుద్రయ్యంగారు తిరిగినాటి పానికెడపవాలే వుండేవారే
సంగ్రహాగా పృథ్వీకాలమందు శ్రీశిద్ధనాథస్వామివారికి మధ్యాహ్నవ
సరానకు బెండపాయిగ్రామం సర్వమాన్యముగా యిచ్చినట్టుగా వున్నది
సదరున వ్రాసిన రాజుల రాజరికమువారు శిద్ధనాథ దేవునికి సమస్త
వుమహోత్సవములున్ను యథావిధిగా జరుపుతూ వుండేవారు.

తరువాత విద్యారణ్యులు తుంగభద్రాతీరమందలి పంపా
క్షేత్రమందు విద్యానగరమనే పట్టణం నిర్మించిన శకం ౧౨౫౮ అగునే
టిధాతుసంవత్సరయీ విద్యారణ్యులు రెండుసంవత్సరములు ప్రభుత్వ
ము చేసిన పిమ్మట వీరబుక్కరాయలుకు పట్టము గట్టినారు. యింద్ర
దావిలా అనే గ్రంధి పంపి ౩ షేయిస్థితు లోబిశదంగా దాఖలావు
న్నది. యీ బుక్కరాజు కొన్ని దినములు ప్రభుత్వము చేయుచుండగా
కృష్ణగిరినుంచి వచ్చిన సాళువదేవరాయలు తాలూకె మఖుతేదారున్
బెళంపాయకట్టు మన్నెకొండపైన దుర్గం కట్టించి తగిన సైన్యమున్ను

వుంటు తొని ఆ సామ్రాజ్యమందు కొంత రాజ్యము పరిపాలన చేస్తూ వుండెనని జనులు ప్రఖ్యాతిగా పాడుకుంటున్నారు. ఈ బుక్కరాయలు కుమారుడు హరిహరరాయుడు కొన్ని దినములు ప్రభుత్వము చేసినాడు.

16 ఇతనికి కుమారుడు ప్రౌఢదేవరాయలు కొన్ని దినములు ప్రభుత్వము చేస్తూ వుండెను. ఇందుకు దాఖలా తాలూకు మజుకూరు పూలు గ్రామము మీదు తురుగుంటపల్లె పైతి దాంగలసాని గ్రామాను కు పశ్చిమ భాగమందు పినాకిని నది తీరమున పాండు దేవాలయము వద్దవుండే ఆంజనేయస్వామి విగ్రహానకు వెనుక పార్శ్వం వుండే శాసనం శకం ౧౩౩౮ హేవిళంబి సంవత్సరం అని వున్నది గాని తడవు అక్షరాలు శిథిలమయినందున విశదంగా అగుపడలేదు.

ఇతనికి కుమారుడు విజయదేవరాయలు కొన్నిదినములు ప్రభుత్వము చేసినాడు. ఇతనికి కుమారుడు మళ్లీ ప్రౌఢదేవరాయలు కొన్ని దినములు రాజ్యభారము చేసినాడు.

ఇతనికి కుమారుడు మల్లికార్జున రాయలు వారు కొన్ని దినములు రాజ్యభారము చేసెను. పయిన వ్రాసివుండేము మళ్లీ ప్రౌఢదేవరాయలు వారి యేలుబడిలో పూర్వం వెల్లూరి పట్టణమందు సంవాసనారూఢులయిన సళ్లుగొబ్బి చాళుక్య మహారాజు వారి వద్ద సరదారుడయిన సమ్మెట కొండ్రాజు వంశీకుడు సమ్మెట వెంకటప్పరాజు అనే వాడు ప్రబలుడై సిద్ధవటము తాలూకు కొన్ని గ్రామములు ప్రభుత్వము
17 చేస్తూ వుండెను. ఈ మల్లికార్జున రాయలు యేలుబడి తరువాత

విజయనగర సింహాసనాధీశ్వరుడైన సాళువ నృసింహదేవరాయుల వారి ప్రభుత్వమునాపయున వ్రాసిన సంబెట వెంకటరాజుకు కుమారుడగు శివరాజు అనే ఆయన తేసబూసిద్ధవటానుకు వాయువ్య భాగమందు రెండు పరుగుల దూరమందున వలూను పల్లె అనే గ్రామానికి దక్షిణభాగమందు కొండవద్ద కోట కట్టించి కొంత సైన్యము తో కోటలోవుండుకాని ప్రభుత్వము చేసినాడని జనులు ప్రఖ్యాతిగా చెప్పుకునే వారు.

యీ నృసింహరాయుల కుమారుడు కృష్ణరాయలు విజయనగరమునందు రత్నసింహాసనాధీశ్వరులై రాజ్యము యేలుచుండగాను పయిన వ్రాసిన సంబెట గురవరాజు యొక్క ప్రభుత్వ దౌరున్యము కృష్ణదేవమహారాయలు విని సహాయకేయు సుమాలు ఖాను అనే తురకే సరదారుని వెంబడి కొంత సైన్యము యిచ్చి యీ గురవరాజును శిక్ష చేసి ఆ స్వాధీనము లోని దేశము వశపరుచుకోవలెనని శెలవ యిచ్చిగా అతడు వచ్చి వరాటపల్లె కోట సాధించి గురవరాజును సి
1౪ రచ్ఛేదన చేసి ఆ కోట పడవాశి అకోట జప్తి చేసెను. యీ గురవరాజు కాలాం దినము జాపించివుండెగనుక తాత గురవరాజు అని యితనిని జనులు పిలుస్తూవుందురని జనులు చెప్పుకునేవారు.

యీ గురవరాజుకు పెద్దయైన సంబెట నలకేరప్పరాజు, మదసంగమరాజు వీరు వృద్ధులయి యున్నప్పుడు రాయల వారివద్ద తమ తంత్రి చేసిన రాజ్య మేమైతేరకు కాన్ని దినములు కొలువు చేస్తుండగా రాయల వారు అనుగ్రహించి నిర్ణయించినట్టు కొలు తనికి స్వా

ధానము యిచ్చినందున రాయలవారికి కప్పము యియ్యకొని దేశము యేలు
చుతూ వుండెను. యీ రాయలవారి యేలుబడిలోనే యీ సంగమరాజు
(శ్రీ) మన్న మహామండలేశ్వర గుమ్మడూరి పాళెం దేవమహారాజులకు వృ
త్తిగా గానుమలాముపల్లె గ్రామం వుండగా ఆ పాళెం దేవమహా
రాజు కేడపతారు వెంగళనాథుని దేవదాసి అయిన కొండసానికి వృత్తు
ము తీసుకొని మాన్యము యిచ్చినారు. అని ప్రమాదీ సంవత్సరము మొట్టకు ప్రాశ
వృత్తి నగాని శాసనము వ్రాయించెను. శక సంఖ్య ప్రకారము అటుగా శకం ౧౪౯౦
అవుతున్నది.

19 యీ కృష్ణరాయలవారి అన్న అచ్యుత రాయలు విజయనగరము
శాసనము చేయుచూ వుండగాను సకల రాజు పినతిరుమల యన్నే రాజు
గారికి శిథిలము శిథిలమైనవి కాలమువుండగా వారి కార్యకర్తలయ్యి
నయనార యన్నే అనే అతడు తేలగిరి గ్రామంవుందు మిత్తి కోటీశ్వరునికి
ధూప దీప నైవేద్యములకు మిత్తుము తీసుకొని యిరువై గుంటలు
వుడిన్దియిచ్చినారని తాలూకు ముఖతూరు పైకి పుంగు గ్రామము
గుండ్లమునకు అగ్రహారమందు సదరు దేవాలయము పా ధ్వజస్తంభం
వద్దవుండే శాసనం శకవర్షంబులు ౧౪౫౨ మధ్వర్థ సంవత్సరం అని
వున్నది

వీర శ్రీ సదాశివ రాయలు విద్యానగరమందు రాజ్యభారము
చేయుచుండగా కృష్ణదేవమహారాయలవారి అల్లుడయిన అళియరాజు
యిరువురూ రాజ్యం చేయుచూ వుండగా సదాశివరాయలకు దక్షిణ భుజా

దండుకైన ఆత్రేయస గోత్ర సోమవంశోద్భవులయిన రామరాజుగారి పౌ
త్రులయిన శ్రీరంగ రాజుగారి పుత్రులయిన అళియ రామరాజయ్యగారు
౨౦ తిరుమల రాజయ్య దేవ మహారాజులుగారి మేనల్లుడయిన కాశ్యప
గోత్ర సూర్యవంశాధీశ్వరుడయిన మహేంద్ర రాజు పౌత్రులయిన అప్పలరాజు
పుత్రులయిన నాగరాజయ్య దేవ మహారాజులుగారి హృదయంగమైన రా
జ్యానికి పాలైన నాయంకరానకు తెప్పి శ్రీధవళ మహాశివుని పాలుంబ
వంశ ప్రతిష్ఠితమయిన పట్టిమిట్ట రఘునాయకులకు అమృతవల్లిగో
పురప్రాకారములకు సదాశివ దేవరాయలవారి దానము తిని పాత్రమసాట
సి మహాని పలప తూర్పు గ్రామములున్న యిందుకు తెల్ల రేకాతుల పట్టనత్తి
కంబరాజు అయ్యరాజయ్య ధారబోసి యిచ్చి యిదిగాక వంటిమిట్ట శివుని
నిఖాకే పల్లె సమాగాను యీమూడు గ్రామములున్న వంటిమిట్ట స్థానముకు
పూజారులకే వృత్తులు యిచ్చినట్టుగా వ్రాసి శ్రీ పుస్తక శకం ౧౪౨ ఆనంద సం
వత్సరము తాలూకు మఖుకూరు పాటు గ్రామం మెట్టు మఖలకూరు దే
వాలయం పాశిలాశాసనము వున్నది. యిదిగాక రెండో శాసనము సదరుదేవా
౨౧ లయము పాసదరు రాజుల శకము ౧౪ కం కాళయుక్తి సంవత్సరమందు రఘునా
యకులకు వంటిమిట్ట గ్రామము వున్నందు పాటెల్లమ రాలతోకూడా యిచ్చి
నట్టుగా వ్రాసి వున్నది.

యిదిగాక యీ వంటిమిట్ట గ్రామానుకు పుత్తరం తాలూకా మఖుకూ
రు పూటు గంగపేరూరు గ్రామానుకు తూర్పు బయలు పోవుండే శాసనం శకం
౧౪౭౧ శిద్ధార్థి సంవత్సరమందు పదరున వ్రాసిన రాజులు గంగపేరూరు గ్రామం

వంటిమిట్టు రయ్యనాయకులకు ఉమ్మళివట్టుగా వ్రాశి వున్నది

యీ కృష్ణదేవమహారాయలువారి అల్లుడు అళియరామరా
జును తురుష్కులు దక్షిణి బాదుషాహాలు యేకమై క్రిష్ణాతీరమందు యు
ద్ధము చేసి రామరాజు సైన్యమున్ను ఆతని శిరచ్ఛేదనము చేసి
రాజ్యము మ్లేచ్ఛులు ఆక్రమించి వారి అనుమతితో సదాశివదేవమహా
రాయలువారు తిరుగా కొన్ని దినములు రాజ్యభారము చేసినారు. అప్పుడు
తిరుమలరాజు అనే ఆయన రాయలవారి వద్ద యువరాజ్యము చేస్తూ వుండి
కాశ్యప గోత్ర ఆపస్తంబ సూత్ర శ్రీమన్మహామండలేశ్వర అట్టువేలు సముస్తా
శీశుల వంశీకుడైన మల్లికొండరాజు దేవచోళమహారాజుల పౌత్రుడైన
పెయ్యల్లమరాజుగారి పుత్రుడయిన తిరుమలరాజు తమకు తిరుమలరా
జుగారి నాయంకరానకు పాలించియున్న వృద్ధయుగళిశీమహాదేవ్లేశిద్ధ
వటమహాసీమలోని పొన్నెపల్లి గ్రామమునకు కోటపాటి పొలము హో
మపుండు భూమిన్ని వంటిమిట్టు రయ్యనాయకులకు ఉమ్మళివట్టుగా
తాలూకా మరికొన్ని పురాణు గ్రామములు మరి పొన్నపల్లి గ్రామము
కుతూర్పు దినము హోప్పుండే శాసనం శకవరుషంబులు ౧౪౭౨ ప్రమోదూ
తనామ సంవత్సరమందు ఆనితలా శాసనము వేయించి వున్నది

యీ సదాశివరాయలవారి తదనంతరమందు కొంత రాజ్యం
మ్లేచ్ఛులు ఆక్రమించుకొని కొంత రాజ్యం శ్రీరంగరాయలవారికి
యిచ్చి వుండెరిగనుక ఆరాజు పెనుగొండ దుర్గమందు సింహాసనారూ
ఢుడై రాజ్యభారము చేయుచుండగా సుశ్రీమన్మహామండలేశ్వ

ల్లు అనంతరాజు సిద్ధవటంసీమ పరిపాలనము చేస్తూవుండెను.
ఇదివరకు గురుకుండ జగ్గంపల్లి వల్లపునాయుడు బుచ్చమనాయునిగార్లు
సిద్ధవటము సీమపై అనంతరాజు పెద్దనాయంకరానకు వెళ్ళుతూవుం
డగా వారు రాజాల పసుల అన్నమనాయనిగారికి యుద్ధములో మావె ప్రా
ణాలనిమిత్తం చేసుయున్నశకం ౧౫౭౪ సంవత్సరమున సదరు అనంతరాజు
ఉపాళ్యానకు ఉత్తరభాగమందు యుద్ధములవూవె వద్ద శిలాశాసనం
వేస్తిని.

తరువాత వీరవెంకటపతిరాయలు చంద్రగిరిదుర్గమందు
రాజ్యభారం చేయుచుండగాను సూర్యవంశోద్భవుడైన వెంకటరామ
రాజు అనే అతడు బొట్టువేలు సంస్థానికుల వంశస్థుడు ప్రభులుడై విద్వాసగ
నము యెత్తరాయపిర్తస్తుతైన వెంకటపతిరాయలవారి పక్షం కలిగిన
నందెల కృష్ణమరాజుతో బుంబుల మడుగువద్ద యుద్ధము చేసి వీరలక్ష్మి
నిగ్రహించి నందెల కృష్ణమరాజును పట్టుకొని అభయంయిచ్చినారు
సదరు వెంకటపతిరాజు తల్లినుంచి కొండ్రాజు తిరుపతిరా
జు అనే వారు ప్రభువులున్ను సిద్ధవటమందు ప్రభుత్వము చేయుచుం
డగా బొట్టువేలు సంస్థానికుడయిన ముట్లయెల్లమరాజుగారు సదరు సి
ద్ధవటము సీమ వేలు తూవుండే కొండ్రాజు తిరుపతిరాజుగారితో
పొంటుకూరు గ్రామము వద్ద యుద్ధము చేసి జయించి సిద్ధవటము
స్వాధీనము చేసుకున్నారు. యెల్లమరాజు కుమారుడు అనంత
రాజు సిద్ధవటము ప్రభుత్వము చేస్తూవుండి సిద్ధవటము వద్ద వకతెర్లా

24 తర్వాత మరిన్ని శిద్ధేశ్వర దేవాలయము చుట్టు ప్రాకారమున్నకట్టిం
చినట్లుగా ఆప్రాకారము పూర్వ ద్వారము వద్ద వేయించివుండే శాసనము
శకవరుషంబులు ౧౫౨౭ విశ్వావసునామసంవత్సరము అనివున్నది
యీ అనంతరాజుకుమారుడు తిరువేంగళనాధరాజు ప్రాకారముపూ
ర్ణము చేయించి కొన్ని దినములు ప్రభుత్వము చేసెను.

యీ తిరువెంగళనాధరాజుకుమారుడు అనంతరాజు వేయిం
చిన శాసనం ౧౫౨౦ విళంబిసంవత్సరము వరకు ప్రభుత్వము చేసెను యీవ
రకు యీ సిద్ధవటము తాలూకా విజయనగరము మొదలుకొని వారి ప్రభు
త్వము ఉదయగిరివానే వెళ్లుతావుండెను.

తరువాత దేశము ఢిల్లీ బాదుషా క్రాంతమై ఢిల్లీ సింహాసనాధీశ్వరు
డైన ఔరంగజేబు బాదుషా వారి ప్రభుత్వములో శ్రీకృష్ణమరాజు అనే
వాడు వారికి రుజువుగావుండి బాదుషా వారి తట్టునుంచి వచ్చిన నేక
నాము ఖాన్ అనేవారి తట్టునుంచి శిద్ధవటము తాలూకా అధికారం చేసిరి
తరువాత మిర్జా అబూబకైరుతరోడు ఆమీలు తాలూకు అప్పాజోఖీము
రావుగారు వికారిసంవత్సరములగాయతు శకం ౧౫౮౩ ప్లవసంవత్స
రం వరకు మూడు యేండ్లు అధికారం చేసినాడు.

25 సైదుగులాం అమీలు దివాన్ యారవు హాష్మదుఖాన్ శుభకృ
తుసంవత్సరములగాయతు శకం ౧౫౮౯ ప్లవంగసంవత్సరము వరకు ఐదు
రు యేండ్లు అధికారము చేసినారు శిద్ధవటము అప్పుడు నెల్లూరుసరకా
రు వుదయగిరివానే వెళ్లుతావుండెను

తరువాత ఖాజా ఖులాన్ అధికారము చేస్తూ వుండగా బాదుషావారి తట్టునుంచి మీరు జుమలా అనే తురకసరదారుడు వచ్చి గండికోట దుర్గం సాధించి సిద్ధవటానుకు ప్రవేశించి పూర్వము ముట్లి అనంతరాజు తిరు వెంగళనాథ రాజుగారి వల్లనే కట్టబడిన ప్రాకారానుకు కావల్సిన బతేరాలు మొర్చరులు కోట ఆకృతిగా చేసెను. ఆ కాలమందు షాబు సాదతుల్లాఖాన్ వారి తట్టునుంచి సిద్ధవటం కోటకు కిల్లేదారి మొకర్రరు అయి రాజాప త్తేసింగు అనే ఆయన కలక సం త్సరశాలివాహనశక వరుషంబులు ౧౬౬౦ లగాయతు శకం ౧౬౯౧ ప్రమాది సంవత్సరము వరకు ముప్పయి రెండు యేండ్లు ప్రభుత్వము చేసినాడు.

యీ రాజపతిసింగు కుమారుడయిన రాజాపత్తేసింగు సిద్ధవటం కోట కిల్లేదారి చేస్తూ వుండగా సయ్యదు ముస్తఫా సాహెబు తాలూకావ్య వహారము విక్రమ సంవత్సరము మొదలు శకం ౧౬౭౨ వికృతి సంవత్సరం
26 వరకు పదుకొండు యేండ్లు వ్యవహారము చేసినాడు. అప్పుడు సిద్ధవటము తాలూకు వుదయగిరి కానే చెల్లుతూ వుండెను. అప్పుడు దావూద్ ఖాన్ అనేవాడు కడప సుబా మయానా అబ్దున నబీఖాను వారికి శాలివాహ నశకంబులు ౧౬౩౬ వికృతి సంవత్సరములగాయతు కడప ప్రభుత్వము చేస్తూ వుండి సిద్ధవటము కోట సాధింపవలెనని కుత్రిమముయి జవా ద్దై రాజా పత్తేసింగు వారికి చెప్పి పంపించెను గదా! వంహారాష్ట్రుల దండు వస్తున్నది మా జనానా వుంచ గలందులకు సిద్ధవటం ఖిల్లా కావాగా యిచ్చేవలెను అని వ్రాసి పంపించినందున పత్తేసింగు అంగీకరించి

ఖానుమొఖుకేసారు ౧౫౦ డోలీలు తయారుచేయించి డోలీకి నలుగురేసి సిపాయీలను హత్యారులసహా గా వుంచి యిట్టా లోపుదేయించి వెంబడి తగుమాత్రం బదరకాయిచ్చి సిద్ధవటము కోలువారికి బునాహానుఅం పించినట్టుగా రవానా చేసెను.

గనుక కిల్లేదారుడు త్ప్రత్తి వుంచ తొసెన చితవినికి కోటవాకిలి బాగా బిగింప గానే పోయినవారు అందరు బయిలు వెళ్లి పత్తేసింగును పట్టుకొని బందీ చేసి కోట తమస్వాధీనము చేసుకొన్న శకవరుషంబులు
27 ౧౬౩౨ పోవిళంబినామసంవత్సరము. యీ అబ్దుల్ నబీఖానుడు సిద్ధవటము తాలూకా తనకుమారుడు అబ్దుల్ హామీదఖానునికి బహాళ్ళరు యిచ్చినందున అతడు సదరు శకంలగాయతు శకం ౧౬౬౬ రక్తాక్షి సంవత్సరము వరకు ౧క యేండ్లు రాజ్యం యేలినాడు.

యీ అబ్దుల్ నబీఖాను పెద్దకుమారుడు అబ్దుల్ మహమ్మదుఖాన్ అనే గుఱ్ఱపు బుకెడపాదొలుతు చేస్తూవుండెను. యితని తమ్ముడు అబ్దుల్ మెహమానంఖాను వురప్పు మియాఖామియ్యా సిద్ధవటము తాలూకా శకం ౧౬౬౭ క్రోధన సంవత్సరము లగాయతు శకము ౧౬౭౪ ఆంగీరస సంవత్సరము వరకు యెనిమిది యేండ్లు యేలినాడు. యీ మెహమానంఖాను దినములలో యితనున్ను కందనూలునవాబు హిమ్మతు బహాదరున్ను యేకమై పృథు తోల వద్దనా సరసింగు తలకోసినారు. తరువాత రాయబోటి వద్ద హోదాయతు మెహదీ ఖానును గొంపి వేసినారు

యీ అబ్దుల్ హామీదుఖాను కుమారుడు అబ్దుల్ మజీదుఖాను

శకవరుషంబులు ౧౧౨౫ శ్రీముఖ సంవత్సరములగాయతు శకవ
౧౧౨౯ యీశ్వర సంవత్సరము వరకు ఐదు యేండ్లు యేలినాడు
సదరు యీశ్వర సంవత్సరమందే మహారాష్ట్రులవారి బలవంతరావుతో
౨౮ శుద్ధ వలూనుతు పక్ష్మమం రెండు పరుగుల దూరమున బండికేసను వద్ద
యుద్ధము చేసి సదరువల జాదు ఖానుడు స్వర్గస్థుడయినాడు.

యీతెయి పెదఖానుని పౌతుడు తువమారుడు సరవర ఖానుడు
శకం ౧౧౮౦ బహుధాన్య సంవత్సరములగాయతు శకం ౧౨౦౧ వికారిసం
వత్సర యిత్రశుద్ధ ౧౫ లవరకు తేడపసు బాసుద్ధవటము సహాపద్ధని
మిది యేండ్లు యేలినాడు.

అంతలున వాబు బహాదరు వారు మాలింఖానునితో యుద్ధము
చేసి దండుమయుంబ శుద్ధవ ము తోటపొపృన్న మాలింఖానుని పట్టుకొని
బందగాని సహో(శ్రీ)రంగపట్నము రహానాం చేసినాడు. యీ బహాదరు
ఉమలు శకం ౧౨౦౧ వికారి సంవత్సరం లగాయతు శకం ౧౨౦౪ సుభకృ
తు సంవత్సరము వరకు ౪ నాలుగు యేండ్లు రాజ్యము చేసినాడు.

29 యితని కుమారుడు టిప్పుసులతాను శకం ౧౨౦౫ శోభకృతు సంవత్సరం
లగాయతు శకం ౧౨౧౧ సౌమ్య సంవత్సరము వరకు యేడు సంవత్సరములు
రాజ్యము యేలినాడు. తరువాత వెంగలాయనిజామల్లిఖాన్ శకం ౧౨౧౨
సాధారణ సంవత్సరములగాయతు శకం ౧౨౨౧ సిద్ధార్థి సంవత్సరం
వరకు ౧౦ పది యేండ్లు రాజ్యము చేసినాడు. తరువాత కుంఫిణీవారి
ప్రభుత్వము శకం ౧౨౨౨ రౌద్రి సంవత్సరములగాయతు శకం ౧౨౩౯

ప్రభవాద్యంత నామసంవత్సరము వరకు ౧౧ పెండ్లి అయినది

తయిషే యిష్ట్యేతము వచ్చేటే వెంపెరాల పాయలకొట్లు పాఖళం తాలూకా సిద్ధవటము సదరము గ్రామము తరణాములు నందవరీకులు శివరాముడు యిరువయి అయిదు సంవత్సరముల వాడు ఉప్పయ్యనలు భై సంవత్సరముల వారు వ్రాయించినది.

జంబూద్వీపమున దక్షిణ హిందూ సామ్రాజ్యమున కర్ణాటక దేశమున విఖ్యాతి వుండేటి మధ్యరాష్ట్రమందలి శ్రీశైలమహాక్షేత్రమునకు దక్షిణద్వారమైన సిద్ధవటక్షేత్రమందు సిద్ధవటేశ్వరుని స్థలానుకు పశ్చిమభాగమందు రెండు ఆమడల దూరమున పినాకినీనదీతీరమందు నదికి ఉత్తరభాగమందు ఒక పర్వతము కలదు. యీ పర్వతము పేరు ప్రస్తుతమందు జనులు మల్లెకొండ అని ప్రసిద్ధిగా పాడుకుంటున్నారు.

యీ పర్వతమునకు దక్షిణభాగమందు పినాకినీనదికి దక్షిణం వైపునను ఒక పర్వతము కలదు. దాని పేరు యిప్పుడు కరకకొండ అని జనులు పాడుకుంటున్నారు. ఆ కరకకొండ అనే పర్వత ప్రాంతము యీ మహాదరణ్య ప్రదేశమున విస్తరించి క్రూరమృగములు వుండేవి. గనుక పూర్వమందు ఉత్తర దేశమున రామగిరి అనే పట్టణమునుంచి పెదవీరమల్లరాజు చినవీరమల్లరాజు అనే వారు ఉన్నత మల్లులు పుణ్యయుతులు ఒకనాటి కాలమందు మృగయా వి

సాధారణ వైష్ణవ భయములున్న ముఖ్యస్థులయిన వారితోకూడా పయిన చెప్పి
న కేరకొండ అనే పర్వత సామీప్యమునకు వచ్చి అనేక వ్యాఘ్రాది క్రూరమృగము
లను సంహరించి తనవిసనక ఆ పర్వతము యొక్క పడమటి పేళ్లు యావత్తు శో
ధన చేస్తూరాగా వరపడ త్రిందను స్త్రీజాతి అయిన అరణ్యసూకరము పూర్ణ
గర్భిణీ అయివుండగా దాన్ని యీ పెదవీరమల్లరాజు ధనుర్బాణములు
గురిచెయ్యగా ఆయరణ్యసూకరము వేటకానివాడిగని స్థలము విడిచిపోతూ
వుండగా వేటగాడు వెనుతగిలి పోతూవున్నంతలు సూకరము ఆ స్థలానుకు
నింటు ఉత్తర వైపున పినాకినినదికి ఉత్తరము వైపున ముఖ్లెంకొండ అనే
పేరుగలిగిన పర్వతము వెంబడిగా కొంతదూరము నడిచి అక్కడ వక గిరి
గహ్వరము వుండగా అందు దూర్నినది.

3 ఆ వేటకాడు అయిన పెదవీరమల్లరాజు అనేఆయన ఆగిరిగహ్వ
రమునకు రెండోమార్గమయిన స్థళమున ధనుర్బాణయుక్తుడై కూర్చుని
వుండగా మరికొంతసేపటికి అరణ్యస్త్రీసూకరము ఆ ద్వారమునుంచి
వెళిఅయి వచ్చినదిగనుక యిప్పుడు పందిగవి అని ప్రజలు మిక్కిలి పాడుకగా
చెప్పుతుంటున్నారు. యిదిగాక కరకేకొండను వకగిరిగహ్వరమున్నది.

అందువానే ఆసూకరము దూర్నినదిన్ని, అందుచేత అదే పందిగవి
అని వాడుకొలబడ్డదని కొందరు చెప్పుతుంటున్నారు. ఆయరణ్యస్త్రీసూకరము
గిరిగహ్వరమునుంచి వెళిఅయి వచ్చి వతరువాతను పర్వతంపైనుంచి ఉ
త్తరాభిముఖియై పోతూవుండగాను సోమశిల గండివారి కనుమకు
వుత్తరము రెండు పరుగుల దూరమున ముఖ్లెంకొండ బాలుపున రెండవారు

గుండములు కలవు ఆ గుండాలకు కొండ జువ్వి తరుల పేళ్ళను పుట్టిన
నీరువచ్చి నిలుస్తున్నది. ఈ రెండు గుండాలకున్ను ఉత్తరము వైపున అదేకో
నను నక పేటు క్రిందను వెకపడవున్నది. ఇందుకు దక్షిణము వైపున
గుండముల పారనున్ను వకటున్న పేటు క్రింద పడివున్నది. ఈ రెండు పే
ళ్ళ పడుల ఆసరానుయింత వరుషములకున్ను ఏనూరు ప్రశిత డీయు
కుండా ఉయుండవచ్చును.

దానిపేరు దేశం వ్యాంబాత కోనఅని చెప్పుకుంటున్నారు. అదేకో
నను గుండాల పడులకు పశ్చిమం వైపున కొన్ని బరాతవృక్షములు కలవు
4 గనుక ఆకోన పేరు దేశింపవే ప్రాప్తంతం తెలను మామిడికోన అని చెప్పుకో
బడ్డది. పైన చెప్పిన ఆరణ్యస్త్రసూంకరము ఈ మామిడికోన పర్యాంత
ములున్నూ ఉత్తరముగా వచ్చి కోనదరిన పైపేటునుంచి పశ్చిమాభిము
ముగా క్రింద పడపోతు ఉంటిది. కింద పలనవైనంతయు దాని గర్భం
పగిలి గర్భంలోనుంచి పంత లింగాలు బయటపడ్డవి. ఈ హేతువచే
మంటే ఆసూకరము తాలు నామములయందు వైరాగ్యరూపములన పుండి
కైలాసమును పొందని పక్షింబి ఈశ్వరుని గూర్చి అఘోరమయిన త
పస్సు చేయుగా ఈశ్వరుడు సాక్షాత్కరించి ఈ జన్మనికి నీవు కైలాస
మును పొందనేరవు. ఇంకొక జన్మమునయందు ముక్తిని పొందగలవని
ఆనతివ్వగా తాను ఈశ్వరుణ్ణి గూర్చి మిక్కిలి ప్రయాసపడి ఘోరమ
యిన తపస్సు చేయుగానున్ను ఈ జన్మంయందు తను కైలాసం పొందగ
లప్రాప్తి లేకుండా పోయిన కారణం ఏమనగా ఆ పాంకారము తో ఈశ్వ

శివుణ్ణి నింద చేయగా విని యిప్పుడు నింద చేసిన దోషము వల్లను నీవు అరణ్య
5 స్త్రీ సూకరమై పుట్టగలవు. ఆ కళేబరమును విడిచెటప్పుడు నీకు సాలోక్యము
కలదని యీశ్వరుడు చెప్పగాను అరణ్యస్త్రీ సూకరము అయినప్పటికిన్ని నాయొ
క్క దివ్యమంగళ విగ్రహ సందర్శన మయినందువల్లను నీవు అవతారము
గా నా గర్భమందు లింగోద్భవము అయ్యేటట్టు కృప చేయవలెనని అరుగ
వేడుకోగా యీశ్వరుడు మన్నించి ఆ ప్రకారమే గర్భవాసమందు పంచలిం
గములు ఉద్భవము అగును. ఉద్భవమైన తక్షణమందే నీయొక్క హీన
కళేబరము విడిచి సాలోక్యమును పొందగలవని ఆనతి యిచ్చి అంతర్ధా
నము ఆయెను.

అందుచేతను ఆ శబరి అరణ్యస్త్రీ సూకరము యొక్క కళేబరా
వాసము సంభవించినది. దాని గర్భమందు పంచలింగములు ఉద్భవము
అయినవి. కొన్నాళ్లు గర్భము యందు వుండెను. ఆ సూకరము పైని చెప్పినను
శ్రైంకొండయందలి మహామిడికొన అనే కోన మొదటి పేటు పైనుండి క్రిందపడ
పోడుమిడి నంతలు దాని గర్భం పగిలి అందు పంచలింగాలు వృద్ధి వయి అయిన
వి. తక్షణమందే ఆ హీన కళేబరము విడిచి ఆ వృద్ధై కైలాసమును గూర్చి
వెలిపోయెను.

అంతట పెదవీరమల్లరాజు ఆ సూకరము అరవై పడ దుమికిన
6 చిమూట దాని వెంబడిగానే పడ క్రిందికి వచ్చి ఆ సూకరము యొక్క గర్భము
యందు పంచలింగాలు యూటయిది కొరకై చిన్నవి యున జంతువదాని కేవలం
సాధారణ మయిన అరణ్య సూకరము కాదని తెలుసుకొని ప్రదక్షిణ పూర్వకము

ఆ లింగాలకును నమస్కరించి తన దుర్బుద్ధి దోషానుకు చాలా నొచ్చుకొని ఆ పంచలింగాలున్న ఉదేకోనయందు నీరుగుండాలకు వుత్తరము వైపున పేటు క్రింద పడపోవుంచి ప్రతిష్ఠచేసినారు.

ఆ లింగములు యిష్టదైవముగా పూజచేసుకుంటూ వుండవలెనని నిశ్చయించేసుకొనెను. పంచలింగాలు కోనయందు నిలిచినందువలన దాని పేరు యిటుతరువాత పంచలింగాలకోన అని జనులు వాడుకుంటున్నారు. పెదవీరమల్లరాజు చినవీరమల్లరాజుగారు వుభయులు నున్న లింగధారులు అయి పంచలింగాలకోనకు పశ్చిమభాగమున పరుగు వున్నర దూరమునే అరణ్యముయందున వుత అప్రసిద్ధముయినటు వంటిమిట్ట కిరాతకులనే సామాన్య జనులకు వునికి పట్టు అయినటువంటి మిట్టపల్లెవుండగా ఆ స్థళం పినాకినీనదికి సామీప్యము వున్నందు అక్కడ నివాసము చేసుకొని వుండడానికి యోగ్యముగావున్నదని నిశ్చ
7 యము చేసుకొని ఆ పల్లె దగ్గరను కోట కట్టించుకొని ఆ పల్లె బస్తీచేసుకొని ఆ గ్రామము క్రింద పొలములు చాలా ఆవరించుకొని వారు పంచలింగాలకోన పేటుపోనే వేరే క్రియా లింగములు పంచలింగములు ప్రతిష్ఠలు చేయించినారు. వారి పల్లెయందు ప్రతియింటను వారొక్కొక్క లింగము వుంచుకొని వారనైవా చారముగ నడిపిస్తూ కోటలో నున్న అనేక లింగములు ప్రతిష్ఠచేసినారు. మరిన్ని గ్రామములో వీరభద్రుని దేవాలయం కట్టించి ప్రతిష్ఠచేసినారు (మరిన్ని గ్రామములో) ఇప్పుడు ఆ కోట చెవిడికి కంచుతలుపులు వుండేవి అని స్థళజ్ఞులు చెప్పుకుంటున్నారు

పెదవీరమల్లరాజు చినవీరమల్లరాజు అనేవారు ప్రభువులు కోటనా వుండిరి. ఆకసుబాపేరు లింగాలకోట అనిచెప్పుకునేవారు. అప్పుడు యుద్ధము రాజులకు పేనుగల్లుడయిన మేరువరాజు అనే ఆయన లింగాలకోటకు పూర్వభాగమందు ఒక ఆమడదూరమున వేంపెంట వెల్లుకేల వెల్లు విస్తరించివుండగా ఆదేవిసంతరించి గ్రామము నిర్మాణము చేయించి గ్రామానికిగురుతు వెంపెరాల అనిపాడుకునేవారు. మరికొన్నినాళ్లకు వెల్లాటి ౪ పట్నము ఏలుతూ వున్న భుజబలవీరనల్ల సిద్ధదేవ మహారాజులుగారికిన్ని - పొత్తపి దేశాధిపతులయిన మల్లదేవుడు సోమదేవుడు అనే రాజులతో యిక్కడికి పశ్చిమం పరుగున్నర దూరమున వున్న వాంగలపాని వద్ద యుద్ధము ప్రసక్తి అయినప్పుడు సిద్ధరాజుగారికి సహాయముగా పెదవీరమల్లపరాజు చినవీరమల్లపరాజు అనేవారలు పోయి యుద్ధము ఏకకాలములో చేసినారు.

వారిసంబంధుడు శివమహాదేవరాజు అనే ఆయన లింగాలకోటను వుండి ధారతనము చేస్తూ వుండెను. ఆయన మేనత్తకుమారుడై నరసింహ రామవర్మదేవరాజు అనేవానికి శివమహాదేవరాజు తోడపుట్టువున్నదాన్ని యిచ్చి వివాహము చేసినారు. అటుతరువాత రామవర వర్మ రాజుకు గంగరాజు అనే ఆయన కుమారుడు కలిగెను.

ఉత్తర దేశము యందు మందువకోట అనే స్థలము యందు ప్రభుత్వము చేస్తూ వుండేటి మండువతాత అనే ఆయనకు పెదవీరమల్లరాజు చినవీరమల్లరాజులకున్ను పూర్వము నుంచి వున్న పగలుతో

౯ శృంగలందులకై గంగరాజుకు కొంతమందిని కూడా యిచ్చి మండువ కోట మీద యుద్ధానకు అంపించగా గంగరాజు పోయి మండువకోట మీద బాలా యుద్ధము చేసి కోట సాధించి మండువతాత అనే రాజును పట్టి తీసుకొని వస్తూ వుండగా వుత్తర దేశస్థులు జాతివా గొల్లలు బొల్లపాటి నాయుడు గంగాడి అయితమ నాయుడు అనే వారు బావమరుదులు వుభయులు గంగరాజు వారి వద్దకు వచ్చి కొలువు నిలుస్తామని చెప్పినందున వారిని వెంట బెట్టుకొని వచ్చి వింగాలకోటకు ప్రవేశించినాడు గంగరాజు తోవచ్చిన వుత్తర దేశస్థులయిన గొల్లలు యిద్దరికిని పానిబండాలు యిచ్చి అయితమ నాయునికి కామూరపద్దు అని రాజు అని వారింటికి శిలవ్వ యిచ్చినందుల చేతను వానిపేరు అయితమరాజు అని చెప్పుకొబడి వుండెను.

ఆ గొల్లలు వుభయులకు వింగాలకోటకు పూర్వభాగమందు పల్లె కట్టుకొనేటందుకు స్థలము చూపించి వుండగా ఆ స్థలమందు వారు ద్లు పల్లె కట్టుకుని వుండిరి గనుక ఆ పల్లెపేరు బొల్లపాటిపల్లె అని జనులు
10 వాడుకొనే వారు. ఆ పల్లెవారాశము ఇ. మొం పరాలక్రింద మజరా అయివున్నది గంగరాజు మండువ కోట మీద యుద్ధము వొగాయము పడివచ్చినాడు గనుక తిరిగి వింగాలకోటకు ప్రవేశించిన తరువాత ఆ గాయములు పెట్టి స్వర్గస్థుడయినాడు. కనుక వింగాలకోట దగ్గర పట్నము వొప్రజలు గంగరాజు ప్రతిమగా శిలమీద గుర్రము అందు మీద ఎవరు చేతగాడుగు చేతివా కత్తి యూ ప్రకారము చెక్కించి

మల్లికొండ అనే పర్వతము యందు వుంటి మల్లికొండయ్య అని ఆవిగ్ర
హమును పూజ చేస్తూ వున్నారు. యిదేకాకుండా పరాయి శివులవా
నంటి వెలుతుర్కు కేసన్న వాండ్లున్ను వచ్చి మల్లెము కొండయ్యకు సం
భ్రమలము చేసి పొంగళ్లు పెట్టి శిడ్లుసాగించి పొయ్యేది కద్దు.

యిదిగాక తెలువ్వల పశ్చిమం పెరాలకు ఉక్కయు పల్లి
వాబుళం వెలుదల యిన సామిప్య గ్రామములు వారు మల్లికొండయ్య
అనే దేవునిగా గుర్తుపసవారు రాయితో చేయించి దేవాలయమును
కట్టించి గ్రామానికి మేలు అవుతుందని మల్లికొండయ్యకు గ్రామాన
ను మర్యాదలు యిచ్చి యేటేటా పొంగళ్లు పెట్టుతూ తిరునాళ్లు చే
స్తూ వున్నారు.

11 గంగరాజు పరలోకగతులు అయినతరువాత సు శివమహా
దేవరాజు రామరవ దేవరాజు వుభయులు కొన్ని దినములు వింగా
కోటలో వుండి దొరతనము చేస్తూ వుండి వారున్ను పర్యాయంవల్ల స్వ
ర్గస్థులయిపోయిరి. వారికి సంతు లేక కొన్ని దినములకు కోట
పాడు అయినది.

కోటకు వుండే కంబుతలుపు కోటకు ఉత్తరమువైపున
వున్న భావి వాకిలి నారని స్థలము వాపూర్వులు చెప్పినారని యిప్పుడున్న
వారు చెప్పినారు ఆ భావి యిప్పుడు పూడిపోయి వున్నది. కోట దిబ్బను
యిప్పుడు బాలా శిలావింగములు వున్నవి. పానవట్టములు వున్నవి. కోట
ఒటుగు స్థలమందు యిప్పుడు ప్రజలు దున్ని వ్యవసాయములు చేస్తున్నారు.

మరి కొన్ని దినములకు గ్రామము క్షుత్క్షామదశవల్ల ప్రజలు విదేశగతు
లై పోయినందున నున్ను దొంగల వుపద్రవము చేతనున్ను పాడు అయిపో
యినది. యిప్పుడు గ్రామము అడుగు అయిన స్థలమందు నివిడముట్లు
క్రిందను త్రవ్వించి చూడగా కొన్ని పగిలిన కుండలు అరి వెయ్యి దళసరి అ
యిన పెంకులు కొన్ని పగలని దుత్తలు మూకుళ్లు మిక్కిలి వున్నతంకాని
సంతుల ముక్కలు ఖూడి దెకలసిన పెంకూన్ను కనబడ్డది.

గ్రామము పాడు అయిన తరువాత ను గ్రామానకు ముఖ్యస్థులైనవా
రాశిదార్లు రెడ్లు కరణాలు మొదలయినవారు వెంపరాల అనే పల్లె
వాటి యివ్వండెరిగనుక తదారభ్య వెంపరాల కసుబా అయినది. పూర్వా
వింగాలకోట కాపురస్థులైన రెడ్ల వాసిరెడ్డి స్వామిరెడ్డి అనేవాడు వింగాల
కోట గ్రామనేత్తానకు తారుప్పసాలిప్పుడు వాని సంబంధీకుల
తాకవాణా పల్లె కట్టుకున్నాడు కనుక అదికొచ్చును పల్లె అని జనులు వాడు
కొనేవారు.

తరువాత మరి కొన్ని దినములకు పన్నము రాజ్యము పానుంచి
దండాల తిమ్మారెడ్డి అనే కాపు వెంపెరాల గ్రామానకు రాగా వెం
పెరాల రెడ్లు కరణాలు అతనికి కొన్ని యిళ్ళు నివిపిరి. కనుక తిమ్మా
రెడ్డి అనేవాడు పూర్వము వింగాల కోట గ్రామనేత్తము యందు
నయిండ్లు కట్టుకొని వుండగా అక్కడ మరిన్ని పది మంది సంసార్లు
కూడ నివాసము చేసుక వుండెరిగనుక నున్ను అది దండాల తిమ్మాయపల్లె
అని చెప్పుకొనబడెను. వెంపరాల గ్రామము పానితె మురా అయి

13 నడుస్తూవుండెను. తరువాతను జాతివాళ్ళు వైష్ణవులు కొండూరు నరసింహాచార్యులు అనే ఆయన వచ్చి దండాలతిమ్మాయపల్లెలో కాపురం వుండి వుండగా పల్లెకు దక్షిణం వైపున వనశ్రీ విష్ణుదేవుడనే శిలా విగ్రహము వక వల్మీకము యందు వున్నట్లున్ను ఆదేవునికి ఆలయం కట్టించి ప్రతిష్ట చేయించమని వనశ్రీ వైష్ణవుడు చెప్పినట్టుగా స్వప్నము అయినందునను మరునాడు ఆ నరసింహాచార్యులు అనే ఆయన పోయి తనకు స్వప్నమునందు చెప్పిన ప్రకారము దండాలతిమ్మాయ పల్లెకు దక్షిణం వైపున వున్న వల్మీకము శోధించి చూడగా శిలావిగ్రహము కనిపించినది. ఆ వర్తమానం గ్రామస్థులకు చెప్పి బహుపురుషార్థముగా ఖర్చుకు సమకూర్చుకొని ఆదేవునికి పుట్టవున్నస్థలమందే శిలామంటపము కట్టించి విగ్రహము ప్రతిష్ట చేయించినాడు.

తదారభ్య చెన్నకేశ్వర దేవునికి వరాన్వం గ్రామానను యిచ్చినారు గనుక పూజలు నడుస్తూవుండెను. శాలివాహనశకము ౧౬౯౨ నల సంవత్స
14 రమున మయూరాణాకు పనవాబుల ధౌరతనము హంగామములయినప్పుడు యీ దండాలతిమ్మారెడ్డిపల్లెలో సంసారులు నిలవకేకపోయినందున పల్లె బిల్లులు పాడుఅయి పోయినవి.

దేవాలయమందలి చెన్నకేశ్వర దేవునికి పూజనిలిచిపోయినవి. తరువాత క్రామంతోటిన తరువాతను రెండుసంవత్సరములు జరిగిన పిమ్మట పింగళ కాళయుక్తి సంవత్సరములలో మునుపు ఆపల్లెలో వున్నవాళ్లే తిరుగవచ్చి ఆ దేవాలయము నకు తూరుపు వైపున పల్లె కట్టుకొని వున్నారు

ఇప్పుడు యింపెరాలకు మజరా అయివున్నది. యిదిగాక పూర్వమునను నె
ల్లూరి భుజబలవీర నల్లసిద్ధరాజులవారితో యీయింపెరాల గ్రామానికి
ఉత్తరము పైపున వుండేటి మల్లెంకొండ అనే పర్వత సామీప్యమున అరణ్య
ప్రదేశము యందు గోసంరక్షణ చేసుకుంటూ వున్న కాటంరాజు కరిఆవుల
రాజు అనే యాదవరాజులు ప్రభయులు గోగణము ౧ సహాయముగా కట్టా
15 ర్భుకాని యుద్ధము చేసి యాదవరాజులు జయము గానరి గనుక ఆయా
వులు దేవర యావులు అని మిక్కుటముగా ప్రసిద్ధిన ఆవులు కాలము అయితే పోయి
నట్టులయితే వాటి తలలు కొమ్ములతో కూడా జాగ్రత్తగా పసుపురాసి
వుంచి వాటికి నిత్యము స్నానం బ్రాగో ధూపములు వేస్తూ ప్రతిసంవ
త్సరము మున్ను పిల్లనగ్రోవులు వీరదాళ్లు పంబజోళ్లు వురవనముద్దెళ్ల
తో కూడా సంబ్రమంతో పిసులు అయినా నగలు అయినా వానపోసి ఆవుల
తలకాయలకు నైవేద్యము చెల్లించి ఆపణ్ణాంవము బ్రతికి వున్న గోవులకు తి
నిపించేవారు. దాని పేరు ఆవుల పేరు పండుగ అని ప్రజలు చెప్పుకుంటున్నారు.

ఆలాగున నేయిప్పుడు తాలూకా ముఖ్కూరు పైకోపాయకట్టు కేసు
చేకొత్తూరు పాక వెళ్లుతూ వుండే పెర్లకుంటువారి వున్న గొల్లలు తాము
కాటమరాజు వారి ఆవు దేవర పాంచస్థలమని చెప్పుకుంటూన్నారు.
కాటమరాజు గారు పూర్వమందు ఆవుల పరువు చేసినట్టుగానే తాము
గోవుల శిరస్సులు శృంగములతో కూడా వాటికి పసుపురాసి వుంచుకొ
16 ని మూడేసి నాలుగేసి సంవత్సరములకు వకసారి ఆవుల పరువు చేస్తూవుం
డేవారు. పెర్లకుంటగొల్లల వద్దనున్ను పావయునమము పొన్న ఆవులు వుండెను.

వాటిని చేసినిమిత్తమై మల్లికొండకు సామిప్యమందులకు పోటక
వెళ్ళుచుండగా శిద్ధవటము తాలూకా లొట్టుపేరి సమస్థానికులు మల్లు
తిరువెంగళరాజు ప్రభుత్వము చేస్తూ వున్నప్పుడు మల్లెకొండదరిని
చేపునిమిత్తము తోలి కొని వచ్చిన పెద్దకేంటు గొల్లల యొక్క ఆవుల
మందవారి యొక్క ఆవులు కొన్ని కాలము తిరితనిపోయినవి.

అందుచేత వాటి రూపములుగా శిలలు చెపయిన చెక్కించి
మువ్వురి యెంపరాల గ్రామానికి చెల్లేమల జరాముప్పై మునుకూరుకు
పారయున్న భాగమందు వున్న కామునిపల్లె అనే పల్లెకు వుత్తరము అడవివేను
ఆవులను ప్రతిమలుగా చెక్కిన శిలలు వుంచి పోవయినం కాటమరాజువారు
దేవర ఆవుల పసుపు చేసిన ప్రకారముగానే యూరాళ్ళ దగ్గరను పసుపునే
సినారు. ఆ శిలలు నిలిచిన స్థలము పేరు ఆవుల మాచెఱవని చెప్పుతుంటు
17 న్నారు. అప్పుడు ఆయావుల మాచెరువు ప్రాంజలు నిత్య జరిగేటందుకున్ను
పసుపు సంభ్రమము ప్రతి సంవత్సరము జరిగేటందుకున్ను వివాహంపా
యుకేట్టు తాలూకు గ్రామములు వారు మాన్యములు యిచ్చిన వివరము. స
దరహు ఆవుల మాచెవద్ద వున్న శిలాశాసనము.

కాళయుక్తి సంవత్సర వయిత్ర శుద్ధ ౧౧లు యెప్పిరాల వాసే
రెడ్డి గురువారెడ్డి పొఖశంకొండయ్యగారి కాలక్రుదువసూతోటి
పాపయకు మాళ్ళు మల్లింకొండు చెంగయగారు తెలియంబడ మాచెయా
మాచెకు నడిపిన మాన్యం చేను యిరసి మడికుండేడు వాంకమడమాన్య
ముల్లురెడ్డి కరణం కాళయగారు చేనుకుంచెడున్నమడి కుండెడు పొసూరను

కాపు తరగాలు పెట్టిన మాన్యం చేను నాలుగు తుంటలు మడికుండెడు
ఝువ్వలపల్లెను చేను నాలుగు తుంటలు నెమళ్లగాంధిని చేను యిరుస
పెళ్లకుంటునను చేను నాలుగు తుంటలు యీ మాన్యాను కుయ్యవరు తోడుఆ
18 డినా కాశివాబ్రాహ్మణ్డిని బంపెన పాంపాన ఖాదురు. యీ అన్నల కాబత్తుడు
యుంగబట్టి ఉర్వ్యలు గొప్పనూ తెలిశిద్ధపున్నాది అనాడు చేయించిన వాడు
ముల్లెగొపయు.

యీ ప్రకారము వ్రాసి వున్నది యీ మాన్యము ముయ్యాగా
కేడపన వాళు యేలుబడి రామణ్ణామియ్యాదారతనము పట్టెపర్యంత
ము జరిగినది. రామణ్ణామియ్యా యేలుబడి పోనలసంవత్సరము నుంచి
యివతల నడవడము లేదు.

యింపెరాలగ్రామానికి యేలుబడి పయిన చెప్పిన శివముమాదేవ
రాజు రామరవదేవరాజు వారలు వృష్భయులు చనిపోయిన పిమ్మట
తిరుకావితదేవ బాళవుమారాజుల యేలుబడి నెల్లూరివానికి వెళ్లుతూ
వుండెను. తరువాత నెల్లూరి రాజుల యేలుబడిన వారి ప్రధానులయిన
దేవపరాజు పెరుమాళ్ళరాజు గారు శకం ౧౫౭౨ ఉక్రోధన సంవత్సరము
వరకు యేలిరి.

యిందుకురు ఝువ్వ యిక్కడికి తూర్పు ఆరపరువుదూరమున
పాయకట్టు ముఝుతూరు పైనాముట్టె ఝువ్వలపల్లెగ్రామానికి దక్షిణం
పినాకినీ తీరమందు పూర్వము శ్రీముత్సురేశ్వర దేవాలయము
19 వుండేపట్టున శిలాశాసనము వున్నది.

అందువా సురేశ్వరదేవుని సత్రానకు జువ్వలపల్లె గ్రామసుంకము మీద నెలగకి ౩ పెరుకల వృత్తి సుంకము మీద అధికారి అయిన పోతలింగ ద్ది నడిపేటట్లు నిర్ణయము చేసి వ్రాయించినారు. తరువాతను వోరంగల్లు ప్రతాపరుద్రదేవమహారాజులు రాజ్యము యేలేటప్పుడు యీగ్రామము వుదయగిరి రాజ్యానకు లోనైన సిద్ధవటమువానికి చెల్లెదని స్థలస్థులు చెప్పుతుంటున్నారు.

తరువాతను విద్యానగరపురాజులు, వీరశ్రీబుక్కరాయలు హరిహరదేవరాయలు, ప్రౌఢదేవరాయలు, విజయదేవరాయలు ఆయనకుమారుడు ముమ్మడిప్రౌఢదేవరాయలు, తరువాత సాళువనరసింగరాయలు, ఆయనకుమాళ్లు కృష్ణరాయలు, అచ్యుతరాయలు వారు రాజ్యం యేలేటప్పుడు యీగ్రామము వుదయగిరి రాజ్యానకు లోనైన సిద్ధవటము సీమక్రింద చెల్లుతూ వుండెను.

తరువాతను వీరశ్రీ సదాశివదేవమహారాయలు రాజ్యము
౮౦ యేలేటప్పుడు సూర్యవంశపురాజులయిన మాంద్రాజుగారి పౌత్రులయిన అప్పళరాజుగారి పుత్రులయిన నాగరాజుగారికి సిద్ధవటము సీమ ప్రవన్నలిగె యిచ్చినారు. కనుక అప్పుడు కొన్నినాళ్లు నాగరాజుగారు శా॥ శకం ౧౪౮౬ రక్తాక్షిసంవత్సరము వరకు యేలిరి.

తరువాతను సదాశివదేవరాయలు వారు యేలిరి. తరువాత వీరవెంకటపతిదేవరాయలు చంద్రగిరియందు వుండి రాజ్యం యేలేటప్పుడు వారి తట్టునుంచి కొండ్రాజు తిరుపతిరాజుగార్లు సిద్ధవటము సీమ

తోకూడా యీగ్రామము యేలినారు. అంతట ఇట్టి వెలిసమస్థానికు
లయిన మల్లంయల్లమరాజుగారు సిద్ధవటము ఆక్రమించుకున్నత
రువాతను మట్లరాజుల యేలుబడిపోను శా॥ శకం ౧౬౦౮ ప్రభవసం
వత్సరము వరకు యల్లమరాజు ఆయనకుమారుడు అనంతరా.. ఆయన
కుమారుడు తిరువెంగళరాజుగారు యేలినారు.

అంతట ఢిల్లీ ఆలంగీరు పాదుషావారి తట్టునుంచి విచారు
మలూకచెనారావారు వచ్చి మట్లరాజులను ఆక్రమించిన తరువాతను
౨౧। సిద్ధవటము శీమంతట్టుకొని యీగ్రామం సిద్ధవటముతోకూడా యేలి
రెను. తరువాత ఆర్కాటునవాబు సాదుల్లాఖానువారి యేలుబడి
న రాజాకేసరిసింగు రాజాపత్తేసింగువారు ఢిల్లీదారుపై సిద్ధవట
ము పోనుండి ప్రభుత్వము చేసిరి.

తరువాతను మయాణాకడపనవాబులవారి యేలుబడిన
నవాబు మియాఖాం మియ్యాగారి సాకుడు కాదుత్రైన నరవర ఖానుడు సిద్ధ
వటము శీమ ప్రభుత్వ.. తేస్తూవుండగా యెంపిరాల గ్రామము వి
త్రమవిషయు ఖత్రభాను యీమయాడు సంవత్సరములు యిట్టి వెలిసమస్థా
నికులయిన మట్లపెదవెంక.. రామరాజుగారికి జాగీరుకు యిచ్చినా
రు. స్వభాను సంవత్సరమందు నవాబు హాలింఖాను యేలుబడిని గ్రా
మము తిరుగ సరకారుదాఖలు చేసుకొని సిద్ధవటము శీమతో శా॥ శ
కము ౧౭౦౧ వికారి సంవత్సరము వరకు యేలిరెను. అంతట నవాబరు
సిద్ధవటము శీమ స్వాధీనము చేసుకున్నతరువాతను బహాదర..

బడి శుభకృతు సంవత్సరము వరకు మన్నెవిపట్టు ప్రభుత్వ వ్యవహారము
౨౬ చేసినాడు. తరువాత సాధారణ సంవత్సరము వరకు టిప్పుసులతానువారి ఉండిపోయి మీరాంఖాను సిద్ధవటము తాలూకా వ్యవహారము చేసినాడు. అందులో శోభకృతు సంవత్సరములో చైత్రశుద్ధ ౧౩ లునాడు వేముల రామప్పనాయుడు తాలూకా మార్జాలపల్లి పాపన్న అనే సరదారుడు వచ్చి గ్రామము దోచుకొని పోయినాడు.

తరువాత జ్యేష్ఠమాసములో మీరాంఖానుడి అల్లుడు సయుదుమియాన్నుదుసాహేబు అనేవాడు వచ్చి తంబుంబద్వేలు పారంమారుమిళ్లత్తాన వేసుకొని యిదిగాక సిద్ధవటముతాలూకాలో షాబుళంపాయకట్లు త్తూరుపాయకట్లు, నదివిపాయకట్లు షావాంపాయకట్లు యివి స్వాధీనం చేసుకొని శ్రావణబహుళం వరకు వ్యవహారము చేసి కొంతకాయితవముగా ప్రజలను సంసారులను దోచుకొని తింటూవుండెను.

యింతను బద్వేలులో వుండగా టిప్పూతోటు నుంచి కమ్మర్ద్దుఖానుడు అనేసరదారుడు వచ్చి బద్వేలుకోట ముదసయ్యాదుమియాన్నదుసాహేబుతో లడాయి చేసి యితను ధాణా విడిచి పరారి అయిపోయినాడు. కమ్మర్ద్దుఖానుడు ధాణా వేసుకున్నాడు. బరాముల్లాఖానుగ్నే తదపసు
౨౩ బాంకు సుబేదారుడుగా ప్రయత్రము చేసి కమ్మర్ద్దుఖానుడు ఇనగానిపట్టె సహా ధాణా వేసుకొని తిరిగి శ్రీరంగపట్నానకు వెళ్లిపోయినాడు.

యిదిగాక సు లోవయినం శాలి॥ శకం ౧౭౧౮ నల సంవత్సరము యందు తదపస వాబుమావియ్యాన్మియ్యాగారు సిద్ధవటము సీమ ప్రభుత్వము

చేస్తూవుండగా వారి తట్టునుంచి జాతివా బ్రాహ్మడు గోపాలరాయు
డనే ఆయన బుక్కాయపల్లె యెంపేరాల యీగ్రామములకు పారుపత్యం చే
స్తూవుండేవాడు. తత్పూర్వమునుంచి యీగ్రామములలో మల్లురాజులకు
నరసింగరాజు తిమ్మరాజు అనేవారికి నడిచే కావలి తల్వాములు అనవాలు అ
మ్యూమియమ్యావారు అటకాయించినారుగనుక ఆ పోరషమునస్పువాత్పంచు
కాని ఖిల్లా రాజులవద్దను యెంపేరాల కాపరస్థుడయిన బాలతివామల తరావ
వాడు యెగెతిన్నప్ప అనేవాడు నౌకరు అయివుండేవాడు గనుకను గోపా
లరాయుణ్ని సంపమని మల్లురాజులు యెగెతిన్నప్ప అనేవాణ్ని అంపిం
చగా వాడు వచ్చి గోపాలరాయుడు దండాలతిమ్మాయపల్లె అనే పల్లెలో
24 వుండగా అతనిని పొడవపోతే పారిపోయి చన్నకేశ్వరుని దేవాలయం
లో దాగివుండగాను పొడవవచ్చినవాడు పదిమందిని కూర్చుకొని వచ్చినాడ
కనుకను దేవాలయములు కట్టుకొని గోపాలరాయుణ్ని పట్టు
కుని లింగాలకోట ~~కో~~ కోట దిబ్బల మీదను బుమ్మిదేవాను వద్దికి తీసుకొని
పోయి తలకోసి వృషణములు కోసి నోట్లో వుంచి పోయినాడు. సాధ
రణ సంవత్సరమువరకు టిప్పుసుల్తాను యేలుబడి అయిన తరువాతను
ఇంతలు మొగలాయి గోలుకొండ నిజాంవారి తరపునుంచి ఆఫీసు
అనేసరదారుడు వచ్చి శిద్ధవటము ఖానా రేసుకున్న తరువాతను విరో
ధికృతుసంవత్సరము ఆషాఢము వరకు ఆఫీసు సుబేదారి వారి వశమైన
పట్టము వెంకటరామన్నసావడి గోవిందరాయుడు యీశ్వరయ్య వ్య
వహారము చేసినాడు.

అంతట ఆషినుసుబేదారీ తగయిరి అయి బనగానిపల్లె అసదల్లిఖాను వారిసుబేదారికిన్ని శ్రావణమాసము మొదలుకొని కోయిలకుంట్ల జంగంరెడ్డి వ్యవహారము చేసినాడు. ఆనందసంవత్సరము వరకు చేసినాడు. తరువాత రాక్షస నలగెండుసంవత్సరములు అరబుఅమీనుసాహేబు సుబేదా 25 రికిన్ని బ్రాహ్మడు అశ్వద్ధరాయుడు సిద్ధవటము తాలూకా 5000 తాంబయి తాఖ్మాదివేల మిట్టు వరహాలకు ఇజారా చేసుకొని వ్యవహారము చేసినాడు.

తరువాతను పింగళ కాళయుక్తి సంవత్సరములు బనగానిపల్లె అసదల్లిఖాను సుబేదారికిన్ని కోయిలకుంట్ల జంగంరెడ్డి వ్యవహారము చేసినాడు. సిద్ధార్థి సంవత్సరము కారాబూబందూలాలు బహదరు సుబేదారికిన్ని ఫాల్గుణమాసము వరకు హిమ్మతులాలా వ్యవహారము చేసినాడు. తరువాతను రౌద్రి సంవత్సర కార్తీక బహుళ 11 గలగాయితు దరఉమలు కుంపిణీలో యింగ్లీషు బహదరు వారు శాలివాహనశకము 1737 ప్రమోదూత సంవత్సర కార్తీక శుద్ధ 10 లు వరకు జరుగుతా వున్నది.

యీ గ్రామమునవుండే చెరువులు

మువృటే ఎరుంపెరాలకు నైరుతి భాగమందు సాముదాయము గాదేప్పర్వమున వేంకటవరాజు అనే ఆయన చెరువు త్రవ్వించినాడు. యిప్పుడు ఒంటే వలము బీలమయిపోయినది. దీనికి తూర్పున సిద్ధవటం గాండ్లవాడు శెట్టి పల్లె వసంతు చెరువు కట్టించి ఆదరిన బంతలు చెరోళ్ళు పూం మిళ్ళు వనము వేయించి అక్కడ పకే శివాలయము కట్టించినాడు.

చెరువు దేవాలయము శిథిలమైపోయినది. తోపుభూమి వున్నది. మణుగూరుకు వాయువ్యభాగమందున గ్రామస్తులు పూర్వము వక చెరువు త్రవ్వించినారు. అది కుంపిణీ అమలు అయిన వెనుక మన్రోదొరగారు మరమ్మతు చేయించినారు. దురస్తువున్నది. అందుక్రింద వరి పైరు పండుతున్నది. మణుగూరుకు వుత్తరము వైపున గ్రామస్థులయిన కాపులు రెడ్లు గారాలు వకచెరువు త్రవ్వించినారు. అది కొత్తచెరువు అని చెప్పుకొంటున్నారు. యిప్పుడు దురస్తువున్నది. అందుక్రింద వరి పైరు పండుతున్నది.

మణుగూరు కాపుని పల్లికాపురస్థుడయిన బచిజు మునిశెట్టి పసులవులను కొండకు మేతకుపోయి వరాంమిడికోనవాగుండములో పడి చచ్చినాడు. ఆగుండము మునిశెట్టిగుండము అని చెప్పుకుంటున్నారు. వాని భార్యలు పెదగోపు చినగోపు అనేవాండ్లు యిద్దరు అనుగమనము చెయ్యబొయ్యేటప్పుడు వాండ్లు వుభయులు పేరిట రెం
27 డు కుంటలు త్రవ్వించుమని చెప్పి వాండ్లకు సావ్యంయిన్ని గ్రామస్థులకు చెప్పిపోయిరి గనుక రెండు కుంటలు త్రవ్వించినారు. వాటి పేరు పెదగోపుకుంట చినగోపుకుంట అని వాడుకుంటూన్నారు. దురస్తువున్నది. చినగోపుకుంట క్రింద వరిపైరు అవుతూవున్నది.

గ్రామానికి వుత్తరము పాపన్న అనేవాడు గ్రామస్థుడైన కాపు పూర్వము వక కుంట కట్టించినాడు, యిప్పుడు శిథిలమైపోయిన[illegible]. అది పాపన్నకుంట అని పేరుగా వాడుకుంటూవున్నారు. పూర్వోత్తరముదున

రాజులు నెల్లూరి వారు శీమను యేలేప్పుడు యెంపెరాల భూమివా
పినాకిని నదినుంచి జువ్వలపల్లె పొలము వారికి కాలువ త్రవ్వించినారు.
యివతల అంతకంత కుచెల మైపోయినది. ఆ కాలువ మొదట పూర్వము
న పినాకిని యేటివద్దన కట్టించిన గచ్చు తెరికట్టు శాలివాహన శకము
12 ఉ రక్తాక్షి సంవత్సరము పినాకిని యేటి వెల్లువవల్ల పైమన్ను కొ
ట్టుకొనిపోయి యెంపెరాల పొలము మీదికి యిసుక పొర్లి తోసినప్పు
డు గచ్చు తెరికట్టు బయలు అయికనబడ్డది.

౨౮ ఆ కాలువ చెల మై పోయినందున టిప్పూసుల్తాను దొబు
డివాకెలక సంవత్సరమందు జువ్వలపల్లె బసిరెడ్డి అనేవాడు జుక్కయప
ల్లె భూమివారి పినాకిని యేటినుంచి జువ్వలపల్లె పొలము వారికి కాల్వ
త్రవ్వించినాడు. అది యెంపెరాల దక్షిణ భాగమందు యీ పూర్వపు పొ
లము వారినుంచి పోతున్నది. ఆ కాలువ క్రింద యెంపెరాల భూమివారి మన్ను
కొంతవరి పైరు పండే మడి వుండెను. ఆ భూమి రక్తాక్షి సంవత్సరం
యేటి వెల్లువను యిసుక తోసినదిగనుక యిప్పుడు వరిమడి చెడి
పోయినది. వరి పండడము లేదు. యీ గ్రామము యొక్క భూమి
యందు పైరులు అయ్యే ధాన్యాదులు.

౧ రాగి ౧ సావి ౧ పెసలు ౧ రాగి ౧ యెర్రవెన్లి
౧ జొన్న ౧ ఆముదాలు ౧ సెనగ్లు ౧ ఆకుతోటలు ౧ ఉ[illegible]ము
౧ సజ్జ ౧ అరికెలు ౧ కొఱ్ఱ ౧ మిరపతోటలు
౧ వులవలు ౧ అలచందలు ౧ పొగాకు ౧ నువ్వులు

వరివుండి పోయెను వృత్తిక్రింద — కొర్రలు, ఒత్తకారు ఫసాల్ గాస్సాలు గవడ్లు. ఈ గ్రామానుకు అష్టదిక్కులు.

29 తూర్పున ఒక పరుగు దూరమున పాయకట్టు మజుకూరుపైకి వుండు జువ్వలపల్లె గ్రామము. ఆగ్నేయము మొదలుకొని దక్షిణంపై పశ్చిమ మునకు నైరుతి భాగమందు పాయకట్టు మజ్కూరుపైకి మంచి క్యాయపల్లె యింపె రాల పొలిమేర సరిహద్దు ఒక పరుగు దూరమునను పినాకినినది పశ్చిమభాగమందు ఒక పరుగు దూరమువద్ద బుక్కాయ పల్లె పొలిమేర అవతల ఒక పరుగు దూరం బుక్కాయపల్లె గ్రామము పాయకట్టు మజుకూరు తాలూకె సిద్ధవటము.

వాయువ్యము మొదలుకొని ఉత్తరముపై ఈశాన్యకోణ పర్యంతము నల్లమల్లెంకొండ అనే కొండలున్ను ఆకొండల వద్దనే నెల్లూరి శాఖము పోవి కొంబంపాడు వగయిరా గ్రామములు. పూర్వము ఈ గ్రామమునకు వున్న పొలాలు అవ్వె. యిప్పుడు ఆయడము లేదు.

~~~ o ~~~ o ~~~

30 కయిఫియ్యతు మజుకూరు బుక్కాయపల్లె పాయకట్టు మజుకూరు తాలూకె సిద్ధవటము సదరహు మజుకూరు కరణం అప్పయ్య శివరామయ్య సంధి శైక్షకులు వ్రాయించినది.

~~~ o ~~~ o ~~~

పూర్వం లింగాలకోటకు పెదవీర మల్లరాజు అనే వీరమల్లు

జులు ఉభయులు పారతనము చేసేటప్పుడు వారివద్దనొకరు పెదబు క్కయ అనే గొల్లవాడు సింగాలకోటకు నైరుతిభాగమందు ఒక చినదిని పల్లె కట్టించినాడు. దానిపేరు బుక్కయపల్లెఅని చెప్పుకొనే వారు. ఆపల్లెలో కోదండరామస్వామి దేవాలయము యొకటి కట్టించి విగ్రహము ప్రతిష్ఠ చేయించినాడు. మరికొన్ని దినములకు పొత్తపి దేశాధిపతులయిన మల్లసోమేశ్వర దేవరాజులతో యుద్ధానుకు వచ్చిన నెల్లూరి శిద్ధరాజు గారికి పెదవీరమల్లరాజు, చినవీరమల్లరాజు వారు ఉభయులు సహాయముగా పోయినప్పుడు వారితో బుక్కయ్య అనే వాడున్ను కూడా పోయి యుద్ధంలో పరలోకగతుడయి పోయెను.

తదారభ్య అన్నపల్లెగా వుండును. నెల్లూరి రాజులు యేలుబడి అయిన తరువాత వరంగల్లు ప్రతాపరుద్రుని యేలుబడిని సదరహు బుక్కాయసంతతి వాడయిన సీతారాముడనేవాడు బుక్కయపల్లెవాయవ్యండీ ఆపల్లెకు వుత్తరభాగమందు సామీప్యము గానే వేరేవక పల్లెకట్టించినాడు. అది సీతారామపురము అని చెప్పుకొనే వారు.

బుక్కయపల్లెఅనే గ్రామము వకరికి పల్లెగా వుండెను. అంతట వుత్తరదేశమందుల గోనుకుంటగండవరము నుంచి బలిజవాండ్లు వలస వచ్చి ముందర వచ్చి ధారాపినాకిని నదిని దాటి ఆవతల బాహు నదితీరమున పల్లె కట్టుకొని వుండిరి. వాండ్లు కూడా వెంబడితెచ్చు కొని తోడుకొని వచ్చిన గోపాలస్వామి ఆపల్లెలో దేవాలయము కట్టుకొని దేవునికి ప్రతిష్ఠ చేసిరిగనుక అదిగోపాలపురమని చెప్పుకొ

బడ్డది. పాళెగాండ్లైన రాజులు ఆ పల్లె భూములకు కుంటుపల్లె గ్రామానకు హానైపడుచూ వున్నది. వెనక వచ్చిన ఢాండా కొందరు బుక్కాయపల్లె దిగి వుండేటి గనుక గ్రామం విస్తరించబడి అయినది. ఆ బలిజలు తాగ
31 రు అద్ది వర్తకము చేసుకొనే వారు. తదారభ్య వలస బుక్కాయ పల్లె అని చెప్పుకొనే వారు. గ్రామము బాలాబడి అయి వుండెను.

యీ ప్రకారము గా శాలివాహన శకము ౧౬౭౮ అగునల సంవత్సరము పర్యంతము గ్రామము బాగానే వుండెను. నల సంవత్సరము నామ యీడాకేడుపన పాకు మావల్ల మియ్యాగారు శిద్ధవటము నీ ప్రభుత్వము చేస్తూ వుండి బుక్కాయపల్లె నా వుండేటి [illegible] బలిజవాండ్లు చే దండుగలు కట్టి వసూలు బాయువచె నని యత్నము చేయగా అదే సంవత్సరము నాస్త్రానం వచ్చి వున్నది గనుక దివానాము త్రష్టుచేతను అగత్యా దండుగలు తీసుకుందురని భయపడి బుక్కాయ పల్లె కాపరస్తు లయిన బలిజవర్తకులు గ్రామము విడిచి తూర్పు నాటికి నెల్లూరి శీమ హానికి వెళ్ళి పోయినారు.

తరువాత క్షామ దోషము వల్ల గ్రామస్థులయిన తక్కిన వారున్న బలబలలు యిపోయినందున గ్రామము పాడు అయినది. మంజరా శితారాంపురం సహా పాడు అయినది. అదివరకు గ్రామము నా వృ కోదండరామస్వామికి మాన్యము నడుస్తూ వుండెను. గ్రామము పాడు అయి తరువాత నుదేవునికి పూజ నడువ వేదు.

మం నాలుగు సంవత్సరములకు సిద్ధార్థి సంవత్సరము లో

మఖుతూరుకుల్కర్ణి నందవరీకులు రామన్నశింగరి యిద్దరున్నూ
తిరుగ గ్రామము రూంపు చేసినారు. పూర్వమున గ్రామానకు రెడ్డిత
నము మిరాశీదఖులుదారులు అయిన ఖుత్రియసంతతివాండ్లు అయిన
గొల్లవాండ్లు గ్రామము పాడు అయినప్పుడు కరువున నశించిపోయినారు
గనుక సిద్ధార్థిసంవత్సరములో కరణాలు తిరుగ గ్రామము రూంపు
చేసినప్పుడు మునుపు ఆగ్రామములో వకరయితు అయివున్నజాతిలో
పాతనాటి కాపులు పెద్దిరెడ్డి తిమ్మరెడ్డి అనేవానికి గ్రామాన రెడ్డితనం
నిర్ణయించినారు.

తరువాత ఈశ్వరసంవత్సరములో నవాబు ముశారుమి
య్యాఫిదికి బలవంతరావు వచ్చినప్పుడు గ్రామం దోచినారు. యీప్ర
కారవ అమలు దరఅమలు సిద్ధవటములోనికి నడుస్తూ వుండెను.
శాలివాహనశకము ౧౭౨౭ క్రోధిసంవత్సరము మొదలుకొని కుంపిణీ
వారి అమలుఖదిలో ప్రభవసంవత్సరములో నరావుల కొల్లుగల్లా
ముసలయ్యనాయని పల్లెకవిశెట్టి కొండవెల యిద్దరు ఖవాపురుషస
హాయము చేసి కోదండరామస్వామి దేవాలయము జీర్ణో
ద్ధారణా చేయించి ప్రతిష్ఠ చేయించినారు. తదారభ్య పూజా నడుస్తూ
వున్నది. మాన్యము నడవడము లేదు.

యీ గ్రామాన కాడారంభం బాగాయితి పైరున్నూ కొండ
బావికి పూరికి కాడారంభంలో కొంతభూమిని వరిపైరు అవుతుంది.
చెరువులు లేవు. సన్నకుంట పాతటి పూరికి వాయువ్యాన వున్నది: —

33 కైఫీయ్యతు మవుజే జువ్వలపల్లి సాయితల్లు హోబళం తాలూకే శిధ
వటము సదరహుగ్రామ కరణం నందవరీకుడు కొండప్ప అనేవాడు రెడ్డికాం రెడ్డి
కొండారెడ్డి రామిరెడ్డి వ్రాయించినది.

———— ○ ———— ○ ———— ○ ————.

శ్రీశైలము మహాక్షేత్రానకు దక్షిణగోపద్వారమయిన శిద్ధవటానకు పూర్వ
భాగమందు పదిక్రోసుల దూరమున పెన్నానదికి ఉత్తరభాగమందు
వకే పర్వతము కలదు ఆ పర్వతము యిప్పుడు మల్లెంకొండ అని ప్రజలు వా
డుతుంటున్నారు. యీ పర్వతము పూర్వమందు ఋషి ఆశ్రమముగా వుం
డేది. యీ పర్వతానకు పశ్చిమభాగమందు అరణ్యప్రదేశమున జువ్వలు
అనే వృక్షములు దీర్ఘశాఖలు గలిగి బహు వున్నతమైన విశాలాంతరిగి
వుండేవి. గనుక యీ స్థలము పూర్వమున జువ్వలంక అని జనులువా
డుకునేవారు.

యీ జువ్వలలంక అనే స్థలము యందు వైవస్వత మనువు ప్రయి
త్య యిరువై యెనిమిదవ మహాయుగమందు కలియుగమున పాండ
34 వకుల ప్రదీపకుండైన నందనచక్రవర్తి రాజ్యము యేలేటివాడు అనేకము
లుగా వున్న జువ్వ వృక్షములతో కొన్ని భేదించి అరణ్యములు బయలు చేయిం
చి గ్రామము నిర్మాణము చేయించినారు. ఆగ్రామానకు నామధేయము
జువ్వలపల్లి అని వాడుకుందురు.

ఆగ్రామానకు నందవైదికులు స్మార్తకర్మధర్మానకు నిర్ణయించబడి
తరువాత నవిక్రమార్కుడు భోజమహారాజు రాజ్యము చేసి

విన పిమ్మటం కళింగాళబాళ మహారాజు వారు త్రిభువన చక్రవర్తి రాజ్య భారం వేస్తున్నాడు యేవిధి. తరువాత నుబాళ వంశస్థులయిన శ్రీమన్మహామండలేశ్వర భుజబల వీర నల్లసిద్ధదేవ బాళ మహారాజు వారు నెల్లూరి రాజధానియందు సింహాసనమునై రాజ్యము యేలేటప్పుడు యీ గ్రామము నెల్లూరు సీమగా చెల్లుతూ వుండేది.

అప్పుడు మల్లెంకొండ అనే పర్వతము యందు కాలువ రాజు తరిఆవుల రాజు అనేవారు వృత్తులు తెట్టెలు పెట్టుక వుండి వారివిస్తారమైన గోగణమును సామీప్యమయిన అరణ్యప్రదేశము యందు
3కా తిప్పవేసుకుంటూ వుండిరి అని స్థలజ్ఞలు చెప్పుకుంటున్నారు. వారి కైఫియ్యతు తాలూకు మజుకూరు కొత్తూరు సాయకట్టు పైకి మప్పడే పట్టుపురాని గ్రామము యొక్క కైఫియ్యతు సాంతముగా వ్రాసినాము.

సిద్ధదేవ బాళమహారాజు గారు నెల్లూరినుంచి దండు కదిలివచ్చి తయ్యార్వము పాత్తపి నాటి సీమ యేలుతూ వున్న మల్లసోమేశ్వర దేవరాజులను జయించినందుకు రుజువు. యిక్కడికి పశ్చిమం పైపున పరుగున్నర దూరమున తాలూకా మజుకూరు మప్పడేటురుగుంటుపల్లె పైకి మజరా కొండ గల సాని అనే పల్లె దగ్గర పాడు అయిన దేవాలయము దగ్గర జయశిలాశాసనము శకవరుషములు ౧౦౭౧ ప్రమాది సంవత్సర వైశాఖ శుద్ధము తారీఖున వ్రాసి వున్నది.

తరువాత ను బాళ వంశస్థుడైన కాశ్యప గోత్ర సూర్యవంశోద్భవ

ంయున కావేరీతీర వరయూరి పురవరాధీశ్వరుడయిన శ్రీమన్మహా మండలేశ్వర గండగోపాల తిరుకాళ్తి దేవ మహారాజులు నెల్లూరిపట్టణమందుండి రాజ్యము పాలన చేసేటప్పుడు యీగ్రామము వారి పేరుబడి వాడు తిరిగినది. యీరాజు పేరుబడి తిరుకాళ్వ
36 తాలూకా మనుకూరు కొత్తూరు పాయకట్టు పైకి మచ్చడే పట్టపురావి గ్రామాన శిలాశాసనము వున్నది.

శకవరుషములు ౧౧౩౬ అని వ్రాసి వున్నది. పట్టపురావి పరశురామదేవరకు మాన్యములు యిచ్చినట్లుగా వ్రాసి వున్నది. యిదేరాజు కావేరీతీర కవికాలకులరత్న ప్రదీప వారయూరి పురవరాధీశ్వర కాశ్యప గోత్ర పవిత్ర అయ్యన సింహాసన మహాశిత్తుంగ పృథ్వీశ్వర శిరఃకృతం దుకేం త్రీడా వినోద మండలీకది శాపట్టు కీర్తినారాయణ నామాధిప మస్త ప్రశస్తిసహితం. శ్రీమన్మహామండలేశ్వరం గండగోపాల తిరుకాళత్తిదేవ మహారాజుగారి నాటం శాసనం - శిల

పాయకట్టు మచ్చడే మనుకూరు నాగూరి గ్రామాన ను శకవరుషములు ౧౧౭౩ పోవిళంబి సంవత్సర మాఘశుద్ధ ౧౧లు సోమవారము లాంఛనన వ్రాసి వున్నది. తరువాత మనుమగండ పతిదేవ మహారాజు రాజ్యభారం చేసేటప్పుడు ఆయన వద్ద గంగదేవమహారాజు అనే ఆయన యీశాసనము వేశిరి. అప్పుడు యీ జువ్వలపల్లె గ్రామము క్రింద రూపు అయిన మరులు గ్రామానుకు పశ్చిమభాగమందు దండా త్రిష్ణారెడ్డి అనేవాడు వతపల్లె కట్టించినాడు. అదికృష్ణారెడ్డి

37 పల్లె అని చెప్పుకొనేవారు. మజుకూరుకు పూర్వభాగమందు యర్ర
పల్లె వెంగళరెడ్డి అనే కాపు వ్యవసాయమునిమిత్తము పాడుసరికి చేసు
చేసెను. ఆస్థలానుకు సామీప్యముగాను వక తాంరుబర వుండేది. దానిపేరు
దేశంవ్యాంచేత ఆబరపేరు యరపల్లె వెంగళయకోన అనివాడుకొనే
వారు. ఆ కొనకు యుదుటసమీపముగానే యరపల్లె వెంగళయ వక ప
ల్లెకట్టించినాడు. ఇది వెంగళయపల్లె అని చెప్పుకునేవారు.

మజుకూరుకు నైఋతిభాగమందు పినాకినినదీతీరము
నను నెల్లూరికి వక కాలుబాడ దేవమహారాజులచేత పూర్వము ప్రతి
ష్ఠితమైనది శ్రీ మతుస్సరేశ్వరుడు అనే యీశ్వరదేవాలయము కలదు.
యీగ్రామము జువ్వలపల్లె శకవరుషములు ౧౧౮౨ ప్రాధీన సంవత్స
రము వరకు నెల్లూరి పట్నము యేమేరాజుల క్రింద చెల్లుతూవుండేది.
అప్పుడు నెల్లూరి రాజులకు మహాప్రధానుడైన దేవరాజు పేరు
మూళ్లరాజుగారు పెరియ పిళ్లనాయుడు అనేవారు కార్యదక్షులై
వుండిరి.

అప్పుడు మజుకూరుకు నైఋతిభాగమందు యీ గ్రామము
38 యొక్క భూమిని పినాకినినదీతీరమునను వక తోంత చెట్లువుండేది
గనుక ఆస్థలం తోంతమూనిగెడ్డ అని చెప్పుకొనేవారు. ఆసామీ
ప్యమయిన కొంత భూమి షేటాంచేసి సంరేశ్వరస్వామిదేవాలయం
దగ్గర సత్రం పెట్టించి ఆసత్రానుకుగాను సదరహు తోంతమూను గడ్డదరి
భూమి అగ్రహారముగా యిచ్చి సత్రము వారిగ్రు నిమిత్తమై మువ్వడే

జువ్వలపల్లె గ్రామానను సుంకము మీద నెలకె మాండు పెరికెల వృష్టి సత్రానుకు నడిపించేటట్టు నిర్ణయించి సుంకము మీద యీ ఖమాని అయి వున్న పోతలింగడు అనే వాడు నడిపేటట్టు నిర్ణయించినారు. యిందుకు రుజువు సుంకము మీద సత్రానుకు వృష్టి నడిపించేటందుకు వ్రాయించిన శిలాశాసనము సదరహు దేవస్థానము పట్టున యిసుక పాపూడివుండగా తవ్వించి అందులనకలు వ్రాసినాను.

ఆ ఖండ విభదలు శిధిలమయినదిగనుక నెల్లూరను అప్పుడు సింహాసనస్థులయిన రాజుల పేరులు మాత్రము తెలియబోదు. నెల్లూరి పట్టణంబు రాజధానిగాను సుఖసంకథా వినోదంబున రాజ్యంబు చేయుంగాను తత్పాదపద్మోపజీవులయిన శ్రీమున్నపో ప్రధానులు దేవపరాజు పెరుమాళ్ళరాజున్ను పాతయూను పెరియపిళ్ళనాయఁడున్ను శకవరుషములు ౧౧౮౨ అగునేటి క్రోధన సంవత్సర మాఘశు ౧౨ గురువారమునాఁడు తమ్మేలిన యేవృరు రాజులకున్ను ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధియు రాజ్యాభివృద్ధియుంగాను శ్రీపర్వత దక్షిణా దిశాధీశ్వరుండైన దరుశనము త్రిపురాంతక సిద్ధనాధుని సమీపమున జువ్వలంక శ్రీముత్సురేశ్వర దేవర సత్రమునకు వృష్టినకు జువ్వలపల్లె స్థలమున సుంకమునందు నెలకు మాడ యిప్పుంచి రుకులు ఆచంద్రార్కస్థాయిగాను ధారాపూర్వకము చేసి యిచ్చినట్టు వ్రాసివున్నది.

యివిగాక అగ్రహారమునకుగా వ్రాయించిన శాసనము పూర్వమందు సదరహు దేవాలయము వద్దను సామీప్యస్థలమందు [illegible]

ఉండేదిన్ని యిటుతరువాత పినాకిని యేటి ప్రవాహాముల వల్ల కొట్టు
కునేపోయిన దానికి ఆ స్థలము తప్పించి భూమియందే కప్పబడిపోయిన
దానివలయు వేదని స్థలమున్నూ చెప్పెదరు.

ఈ ప్రకారముగా కొన్ని దినములు మజరాలు సహా గ్రామము
బస్తీలయి ఉండి తరువాత దుర్భిక్షము వల్లను ప్రజలు స్థలము విభా
వృత్తి యేకేక చెలబెదలు అయిపోయినందునను మజరాలు సహా గ్రామం
దినే దినే ఖిలమవుతూ వచ్చి మరి కొన్నాళ్ళకు నెత్తపాడు అయెను.
40 అంతట సురేశ్వర స్వామికి పూజా పునస్కారములు నిలిచినవి. సత్రము సా
గక నిలిచినది. అగ్రహార పొలము గ్రామ పొలమున్ను సహా బీళ్ళు
కొంత పెరిగినది. ఈ ప్రకారము ఉండగాను విద్యానగర ప్రభువుల
ధనము బడి అయిన తరువాతను ఇట్టు పోయిన సంస్థానికులయిన ముల్లయ
ల్లవురాజు వారు సిద్ధవటము ఆక్రమించుకొన్న తరువాతను ఉవ్వ
లపల్లె గ్రామము నెల్లూరుకు పశ్చిమం అయిదు పరుగుల దూరమున పినాకి
నీనదికి దక్షిణభాగమందు స్వర్ణగిరి అనే ప్రాచీన నామము కలిగిన పెంచి
కొండకు ఉత్తరభాగమందు ఉన్న కోటపాడు అనే గ్రామములో ఉండు
రెడ్డితనము మిరాశి అనుభవిస్తూ ఉండేటి జాతి పాకనాటి
కాపులు కొండ్రెడ్డి వారు అనే యింటి పేరు కలిగిన తిప్పారెడ్డి లంకిరె
డ్డి - జంగము రెడ్డి అనే వారు ముగ్గురు అన్నదమ్ములు ఉండేది. వారికి
గోగణము విస్తరించి ఉండేది.

ఆయన తమ్ములు ముగ్గురి పేరను అనాగ్నవివాహముపుట్టి

లంకిరెడ్డి అనే వాడు తన భాగానుకు రావలసిన ఆవ్వులు పంచుకొని ఆయావ్వులను తోలుకొని ఋువ్వాలపల్లె గ్రామనైఋత్తమయిన అరణ్య ప్రదేశమందులకు రాంగా అక్కడ సామీప్య స్థలమయందు గోగ్రాసము సమృద్ధిగా కలిగి వుండెను. కనుక గోవ్వులను మేపుతూ ఆ
41 స్థలమందు ఋువ్వాలపల్లె గ్రామనైఋత్తమందు అడవి నరికి తాను కాపురం వుండి తన ఆసరానం మరి నలుగురు సంసార్లకు ఆ స్థలమందు యిండ్లు కట్టించి యిచ్చి ఆ గ్రామానుకు పూర్వమున కరిణీకపు మిరాశీ బాధ్యుడైన ఖాతిపానంద వరాకుడు వారి ఖిళం పోవ్వుండే కరణం తిప్పరాజునం పిలుచుక వచ్చి పల్లెను కాపురం వుంచి వుభయులున్ను యుల్లను రాజువారి దర్శనానకు పోయి పూర్వము ఋువ్వాలపల్లె అనే గ్రామము యొక్క నైఋత్తమందు అడవి పెరిగి వున్నది.

కలవపాడిస్తే పల్లెగా ప్రతిస్తున్నాము అని కలవ తీసుకొని వచ్చి గ్రామనికి మరిన్ని పదిమంది రైతులను తీసుకుని వచ్చి కుదిర్చి పోడు నరికి పొలము పైరు పరచి తరువాత నగ్రామకొనకదివానము కు నిర్ణయించుకున్నారు. గ్రామానుకు వుత్తరభాగమందు మల్లెంకొండేశ్వరుడనే యీశ్వరదేవాలయము ౧ దక్షిణభాగమందు విఘ్నేశ్వరునిదేవాలయము ౧ మరిన్ని గంగదేవాలయము ౧ యీదేవాలయములకు దారుమంటపములు కట్టించి యీదేవాలయములకు నిత్యనైవేద్య దీపారాధనకు గాను గ్రామము నుంచి సరకారు కానుంచి యిచ్చే మాన్యాలు వివరము ౧కి దేవాలయము ౧౩

బియ్యము మూ ౧౦ పిసలు ము॥ ౬ ౭ నెయ్యి మ ౦౧౦ బల్లకేం ౦౧౦ పాతిక
ప్రకారము యిప్పిస్తూ వుండేవారు. యీ ప్రకారము గా మయ్యానా కడప
౪౨ నవాబుల దారతనము వచ్చే మట్టుకున్ను జరిగినది. తరువాత నడవకుం
డా నిలిచినది. గ్రామము శిద్ధవటము తాలూకా వానికి చెల్లుతూ వ్వుం
డెను.

నవాబు బియాబాంమియత్తు యేలుబడిన సరదారఖానుడి ప్రభుత్వమువి
విక్రమ సం॥ విషు సంవత్సరము తరువాతను హాకీంఖానుని యేలుబ
డిని చిత్రభాను సంవత్సరము వానినున్ను మట్టు వెంకటరామరాజుగారి
నవాబులు జాగీరు యిచ్చినారు గనుక జరిగినది. తరువాతను సంస్థాను
దాఖలా అయి శిద్ధవటము వానికి చెల్లుతూ వ్వుండెను.

హాకీంఖాను యేలుబడి వికారి సంవత్సరము వరకు అయినది. తరు
వాతను శుభకృతు సంవత్సరము వరకున్ను బహాదరు యేలుబడి
తరువాతను టిప్పుసుల్తాను యేలుబడి వానికి శోభకృతు సంవత్సర
ము వాని వేముల సమస్థానికుడయిన రామప్ప నాయుడు తమ్ముడుంబి
మార్జాళ్ల పాపన్న అనే వాడు నాలుగు వేల ఫౌజుతో వచ్చి వాంబుళంపా
యకట్టు, కొత్తూరి పాయకట్టు మొదలైన గ్రామ ప్రతి గ్రామము దోచు
కొని పశువుల మందలు పట్టుకొని కాల్ల దోపు తీసికొని పోయినాడు.

తరువాత వాడు దోపు తీసుకొని సోమశిల కెనుము పోపో
యి వుండగా చయిత్ర శుద్ధ ౧౧ యినాడు శిద్ధవటము అమలుదారి చేస్తూ
వుండేటి యిమాంబేగు యనా షైగుర్రం మూట యాభయి మంది తో [illegible]

తోపులారా నా తీసుకొని వచ్చు వాకమడ చెరువువో తట్టున దిగివుండగా
43 ఆవర్తమానము విని మార్జాల్లపాపన్న తన మందితో పా దొంగలనా
నికేసుమువోవుండగా యిమాంబేగు యిమ్మాటితో పోయి వారిమీద
కార్యపెట్టినాడు. వకరాజున రెండు ఝాములపర్యంతరములదాయి
అయినది. అంతలు యిమాంబేగు తన మందితోనిభావ్య తెయలేక విరి
కిపోయి వాంకమడ చెరువువో తట్టున దిగినాడు.

ఆరాత్రి మార్జాల్లపాపన్న పౌంజుతోకూడా పాపన్నపల్లె
మార్గాన సకిరిపాయకెట్టునుంబి లేచి పోయినాడు. తం యిమాంబేగు
శిద్ధవటానకు పోయినాడు. తరువాత నప్లవంగ సంవత్సరము
కార్తీకములో వెంకటరామరాజుగారి తట్టునుంచి వందెల పాపరాజు
రాఘవరాజు అనే యిద్దరు వచ్చి జువ్వలపల్లె గ్రామము దోచుకొని పో
యిసోమశిలగండివో యీశ్వర దేవాలయము వద్ద దిగివుండగా
టిప్పుసులతాను తరపున సరదారి చేస్తూవున్న శేఖవమియా
దుల్లనుడు షేఖుతో వచ్చి సోమశిలగండివో పాపరాజు-రాఘవ
రాజుగారి మీద యుద్ధము చేసి పాపరాజును తలకొట్టినాడు.

రాఘవరాజును గాయాలతో పట్టి తీసుకొనిపోయి
శిద్ధవటములోవుంచి గాయాలుకట్టించి మానినతరువాతను
మొనిమిదినెలలు జరిగినపిమ్మట అతని వర్తమానం టిప్పుసులతాను
44 కు చెప్పి అంపించగా అతన్ని గల్లువడా యుంచమని మాటుము వచ్చి
నది గనుక రాయవరాజును కడప వద్ద ఖండికనుము వోగలు

సినారు. ఇంగాని పల్లె అసదల్లీఖాను సిద్ధవటం తాలూకా సు
బేదారీ చేస్తూ వుండేటప్పుడు కాళయుక్తి సంవత్సరములో మల్లవేం
కటరామరాజు గారు స్థలము విడచి విదేశగతులై వుండగా వారి తాలూ
కు సీతారామరాజు అనేవాడు వుంది తోకూడా వచ్చి ఇవ్వలపల్లె గ్రామం
దోచుకొని పోయినాడు.

పూర్వమందు సర్వేశ్వరస్వామివారికి అగ్రహారము యిచ్చినప్పు
డు యెంపిరాల పొలములో పినాకిని యేటినుంచి ఇవ్వలపల్లె పొలానుకు
నీరు రాగలందులకు కాలువ త్రవ్వించినారు. ఆ కాలువ గ్రామముతోనే ఖిల
మైపోయినది. యిటుతర్వాతను టిప్పూసులతాను తమూవిరుసుతో
కీలక సంవత్సరమందు ఇవ్వలపల్లె రెడ్డి కొండ్రెడ్డి బిశిరెడ్డి అనేవాడు
యీ గ్రామానికి పశ్చిమాన పరుగు స్థరదూరమయిన బుక్కయపల్లె భూమి
లోనుంచి పినాకిని యేటినుంచి ఇవ్వలప[illegible] పొలానుకు కాలువ త్రవ్వించి
నారు.

యిందుకు దసవందం ఆ కాలువనీరు ఆసరాను పండేపంట భూమి
కిన్ని వృద్ధాయా నిర్ణయించినది కిది. యిప్పుడు బిశిరెడ్డికుమారుడు
మల్లెకొండారెడ్డికి నడుస్తూ వున్నది. గ్రామానుకు పశ్చిమభాగ
4 మందు మునుపు యీ గ్రామము ఖిలరాకు అయిన తరువాతను తిరుగరూ
పు చేసిన పైన చెప్పిన కొండ్రెడ్డి లంకిరెడ్డి అనేవారు వక చెరువు త్రవ్వించి
నారు. ఆ చెరువుకిందను నూర్వరిమడి పైరు అవుతున్నది. ఆ చెరువుకింద
లంకిరెడ్డికి యీనుపు దసవందం నడచేది.

యిటుతరువాత కొన్నిదినములకు ఆదసవందం అంతరమయినది. నడవడములేదు. గ్రామానుకు వాయువ్యభాగమందు యిదేలంకిరెడ్డి వారకుంటుకట్టించినాడు. దానిపేరు గుండ్రాళ్లకుంట అనిజనులువాడుకుంటున్నారు. యీకుంట క్రిందనుకొంచము వరి పైరుపండేభూమి వున్నది. యీగ్రామమునందు పైరులు అయ్యేధాన్యాదులు.

కాడారంభం	—	బాగాయతి.
౧ రాగులు		౧ పొగాకు
౧ జొన్నలు		౧ రాగి
౧ వులవలు		౧ వట్లమడివానుపండుతవి.
౧ ఆరుకెలు		౧ పొగాకుబాగాయతిని

౧నావి, పెసలు, సజ్జలు, పొగాకు.

46 యీగ్రామానికి పూర్వభాగమందు సోమశిలగండివారకను ము, ఆకెనుమ వాయీశ్వరుని దేవాలయమువున్నది. ఆకెనుమును దాంగలఖయమువు కెలదు.

ఆ దేవాలయమునకు దక్షిణపుబాజుమంచి పూర్వవాహినిఅయి పినాకినినది ప్రవహిస్తున్నది. ఆకెనుమ మార్గానను అవతలనెల్లూరి శివంకుపొయ్యేమార్గము. దక్షిణాంపైపున పినాకినినది —

పశ్చిమం అరపరుగుదూరాన నైఋతిని పోఖళంపోయు వెళ్లుపైకె మ॥ మొంపెరాలతో యాకెశిధవలం

వాయువ్యభాగమందు మల్లెంకొండ అనే పర్వతమయుందు

మ॥ యెలింపేటాల పాలి మేరవాకి ఉడక వైన పంటవంగాలకోన గలదు

ఉత్తరము వైపున నెల్లూరి తాలూకు మ॥ కంబంపాటి పాలి మేర మల్లెకొండ అవతల నెల్లూరి జిల్లా తాలూకు మ॥ కంబంపాడు అనే గ్రామము.

యీశాన్యభాగమందు మల్లెకొండ పర్యంతము నెల్లూరి జిల్లా సరిహద్దు ——

Restored by M V Raghavacharya on

18-2-45

KL
4-3-45